నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
బుధవారం | మార్చి 12, 2025 | www.navatelangana.com

తెరుచుకోని రేషన్ దుకాణాలు

పేదలకు ప్రతి నెల అందించాల్సిన రేషన్ బియ్యం ఈనెల 11వ తేదీ గడిచినా ఇప్పటి వరకు అందలేదు. రేషన్ బియ్యం కోసం 11 రోజులుగా దుకాణాల చుట్టూ తిరుగుతున్నా బియ్యం లేవంటూ సమాధానాలు వస్తున్నాయి. బియ్యం లేక చాలా ప్రాంతాల్లో ఇప్పటివరకు రేషన్ దుకాణాలు తెరుచుకోలేదు. ప్రతినెల ఒకటో తేదీ నుండి 15వ తేదీ వరకు రేషన్ దుకాణాలలో బియ్యం సరఫరా చేయాల్సి ఉన్నప్పటికీ ఈనెల11వ తేదీ దాటినా ఇప్పటివరకు దుకాణాలకు బియ్యం సరఫరా కాలేదు. ప్రధానంగా జిల్లాలో రేషన్ బియ్యం నిల్వ చేసే గోదాములలో బియ్యం నిల్వలు లేకపోవడంతో రేషన్ దుకాణాలకు సరఫరా కాలేదని అధికారులు చెబుతున్నప్పటికీ బియ్యం కొరతకు అధికారులే కారణమని మరికొందరు ఆరోపిస్తున్నారు. స్థానికంగా గోదాములో ఉన్న బియ్యం ఇటీవల కాలంలో ఖమ్మం జిల్లాకు తరలించగా ఇప్పుడు ఉమ్మడి నల్గొండ జిల్లాలో రేషన్ దుకాణాలకు బియ్యం రాక ఇబ్బందులు పడుతున్నారని పలువురు డీలర్లు ఆరోపిస్తున్నారు. బియ్యం ఎప్పుడు వస్తాయో తెలియక డీలర్లు, బియ్యం ఎప్పుడిస్తారని లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు.

షాపుల్లో లేని బియ్యం నిల్వలు

11 తేదీ వచ్చినా రేషన్ షాపులకు రాని బియ్యం

బియ్యం కోసం రేషన్‌షాపుల చుట్టూ లబ్ధిదారుల ప్రదిక్షణలు



నవతెలంగాణ-మిర్యాలగూడ

నల్గొండ జిల్లాలో 997 రేషన్ దుకాణాలకు 8 బియ్యం గోదాముల నుండి బియ్యం పంపిణీ జరుగుతుంది. మిర్యాలగూడ, నల్గొండ, పెద్దవూర ,దేవరకొండ, నకిరేకల్ ,నిడమనూరు, చండూరు, నాంపల్లి మండలాలలో పేదలకు పంపిణీ చేసే బియ్యం నిల్వ కేంద్రాలు (ఎమ్మెల్స్ పాయింట్) ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా ప్రతినెల 6,750 మెట్రిక్ టన్నుల బియ్యం పేదలకు అందిస్తున్నారు. కానీ ఇప్పటివరకు 3 వేల మెట్రిక్ టన్నుల బియ్యం కూడా సరఫరా కాలేదు. ఇంకా సగానికి పైగా దుకాణాలకు బియ్యం అందలేదు. మిర్యాలగూడ గోదాం పరిధిలో మిర్యాలగూడ, వేములపల్లి, మాడుగుల పల్లి, దామరచర్ల, ఆడివిదేవులపల్లి, త్రిపురారం మండలాలు ఉన్నాయి. వీటి పరిధిలో 200 రేషన్ దుకాణాలు ఉండగా ఇప్పటి వరకు 62 దుకాణాలకు బియ్యం సరఫరా చేశారు. మంగళవారం 1470 క్వింటాళ్ల మూడు లారీలు బియ్యం రాగా మిర్యాలగూడలో 8, మాడుగులపల్లి 2 దుకాణాలకు బియ్యం పంపిణీచేశారు.. ఇంకా 138 దుకాణాలకు బియ్యం అందాల్సి ఉంది. గడువుకు ఇంకా మూడు రోజులు మాత్రమే సమయం ఉండడంతో బియ్యం ఎప్పుడు వస్తాయో, ఎప్పుడు ఇవ్వాలో తెలియక డీలర్లు ఆందోళన చెందుతున్నారు. బియ్యం పంపిణీ గడువును పెంచితే తప్పా మరో అవకాశం లేదు. గడువు పెంచుతామని పౌరసరఫరా శాఖ అధికారులు చెబుతున్నారు.

బియ్యం కొరత మాట వాస్తవమే..
నాగేశ్వరరావు. డిఎం సివిల్ సప్లయ్...

ఈనెల రేషన్ షాపులలో బియ్యం కొరత మాట వాస్తవమే. ప్రభుత్వ ఆదేశానుసారం ఇతర జిల్లాల నుండి బియ్యం తెప్పించి దుకాణాలకు పంపిణీ చేస్తున్నాం. ఇప్పుడు వరకు 50% దుకాణాలకు బియ్యాన్ని అందించాం. మిగిలిన వాటి కూడా త్వరలోనే అందిస్తాం. బియ్యం కొరత విషయం ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లాం. వారి సూచనల మేరకు చర్యలు తీసుకుంటాం.

ప్రతినెల సివిల్ రైట్స్ డేను తప్పనిసరిగా నిర్వహించాలి

- ఎస్సీ ,ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య

నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



షెడ్యూల్డ్ కులాలు, తెగల వారిపై దాడుల నివారణ, అంటరానితనంపై అవగాహన కు గ్రామాలలో ప్రతినెల చివరి వారంలో సివిల్ రైట్స్ డే ను తప్పనిసరిగా నిర్వహించాలని ,అలాగే ప్రతి మూడు నెలలకోసారి జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. నల్గొండ జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్‌చైర్మెన్‌బక్కి వెంకటయ్య అధ్యక్షతన కమిషన్ సభ్యులు కుస్రం నీలాదేవి, రాంబాబు నాయక్ ,కొంకతి లక్ష్మీనారాయణ ,జిల్లా శంకర్ లు మంగళవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్లో షెడ్యూల్ కులాలు, తెగల వారిపై దాడులకు సంబంధించిన కేసులు, భూములకు సంబంధించిన సమస్యల పై సమీక్ష నిర్వహించారు. షెడ్యూల్డ్ కులాలు, తెగల వారికి సంబంధించిన సమస్యలపై ఆయా సంఘాల ప్రతినిధులు తెలిపిన వివరాలను సావధానంగా విన్నారు. దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో ఎస్సీ ,ఎస్టీల భూములకు సంబంధించి (9) కేసులు పెండింగ్ లో ఉన్నాయని ,ఈ కేసులకు సంబంధించి మార్చి 31 లోగా నివేదికలు పంపించాలన్ని కలెక్టర్ ఆదేశించారు .అలాగే జిల్లాలో ఎస్సీ, ఎస్టీలపై దాడులకు సంబంధించి(17)కేసులు పెండింగ్ లో ఉన్నాయని వీటికి సంబంధించిన నివేదికలు పంపించాలని కోరగా, ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ 12 కేసులకు ఇదివరకు నివేదికలు పంపించామని ,5 కేసులకు సంబంధించి నివేదికలు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. 37 కేసులలో చార్జి సీటు ఇంకా దాఖలు చేయలేదని చార్జెస్ షీట్ సకాలంలో దాఖలు చేయకపోతే ఆదేశించారు . జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి సంక్షేమ శాఖ ఇన్‌చార్జిఅధికారి, పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు జిల్లాలో ఎస్ సి విద్యార్థులకు అమలు చేస్తున్న ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ పాఠశాలలు, డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు, అంబేద్కర్ ఓవర్సీస్ పథకం, బెస్ట్ అవైలబుల్ పాఠశాలల పై వివరించారు. జిల్లా గిరిజన సంక్షేమ అధికారి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ గిరిజనులకు సంబంధించిన పాఠశాలలు, ప్రీ,పోస్ట్, మెట్రిక్ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు,గిరిజనులకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై వివరించారు.

రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ కమిషన్ సభ్యులు జిల్లా శంకర్ మాట్లాడుతూ జిల్లాలో 200 పైగా కులాంతర వివాహాలు జరిగాయని , కులాంతర వివాహం చేసుకున్న వారికి నిధులు కేటించాల్సి ఉందని, ఇటీవల ప్రణయ్ హత్య కేసులో వాదించిన అడ్వకేట్ దర్శనం నరసింహకు శాశ్వతంగా గార్డును కేటాయించాలని, ఎస్సీ ,ఎస్టీ జూనియర్ అడ్వకేట్ లకు ఉపకార వేతనాలు కల్పించాలన్నారు. ఆనంతరం ప్రణయ్ హత్య కేసులో వాదనలను వినిపించి దోషులకు పడేలా చేసిన అడ్వకేట్ దర్శనం నర్సింహను,సభ్యులు,జిల్లా కలెక్టర్,ఎస్ పి లను సన్మానించారు. ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కుస్రం నీలాదేవి, ఇన్చార్జి డిఆర్ఓ అశోక్ రెడ్డి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, దేవరకొండ ఎసిపి మౌనిక, ఆర్డీవోలు, డీఎస్పీలు, జిల్లా అధికారులు , ఎస్సీ ఎస్టీ కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్ సంబంధించిన అఖిల పాల్గొన్నారు.



కేవీపీఎస్ ఆధ్వర్యంలో వినతి

నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ లో ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో జిల్లాలో జరిగిన అంశాలపై కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున చైర్మెన్ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం చైర్మెన్‌కు వినతి పత్రం అందజేశారు.



ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ దాడులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మండలం నందిపాడు, రవీందర్‌నగర్‌లో నిర్వహిస్తున్న ఎరువులు, పురుగుమందుల దుకాణాలపై విజిలెన్స్‌ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మంగళవారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ శాఖ సిఐ ఎస్‌కె.గౌస్ మాట్లాడుతూ లక్ష్మీవెంకటేశ్వర ఫర్టిలైజర్స్, మిర్యాలగూడ రైతు ఆగ్రో సేవా కేంద్రంలో దాడులు నిర్వహించి సుమారు రూ.1.97 లక్షల విలువగల కాలం చెల్లినమందులను గుర్తించి సీజ్ చేసి దుకాణ యజమానులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నకిలీ పురుగు మందుల విక్రయాలపై సమాచారం మేరకు దాడులు నిర్వహిస్తున్నామన్నారు. కొంతమంది రైతులను సైతం విచారించినట్లు తెలిపారు. ఆయన వెంట కానిస్టేబుల్ నర్సింహారెడ్డి, ఏవో ధీరావత్ సైదానాయక్, ఏఈవో షఫి ఉన్నారు.

3వవార్డులో డ్రెయినేజీ నిర్మాణం కోసం కృషి

నవ తెలంగాణ -నకిరేకల్



మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డు మూసి రోడ్డులో డ్రెయినేజీ సమస్య ఉందని స్థానిక ప్రజలు ఎమ్మెల్యే వేముల వీరేశంను కలిసి విన్నవించారు. ఎమ్మెల్యే వీరేశం ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగొని రజిత శ్రీనివాస్ గౌడ్ మంగళవారం వార్డులో పర్యటించి డ్రైనేజీ నిర్మాణానికి ఉన్న పరిస్థితులను పరిశీలించారు. త్వరలో డ్రెయినేజీ నిర్మాణ పనులు చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కప్పల యాదగిరి, రెడ్డిపల్లి జానయ్య, మోహన్ పాల్గొన్నారు.

ఏప్రిల్ 11 నుండి ఎంజీయూ డిగ్రీ పరీక్షలు

నవ తెలంగాణ-నార్కట్ పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ పరీక్షలు ఏప్రిల్ 11 నుండి నిర్వహించనున్నట్లు సిఓఈ డా. జి. ఉపేందర్ రెడ్డి తెలిపారు. డిగ్రీ 1 వ సెమిస్టర్ ఏప్రిల్11, 3- సెమిస్టరు 16న, 5- సెమిస్టర్ 15న, నుండి బ్యాక్లాగ్ విద్యార్థులకు, 2, 4, 6 సెమిస్టర్ల రెగ్యులర్ బ్యాక్ లాగ్ విద్యార్థులకు ఏప్రిల్ 16 నుండి నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంజీయూ పరిధిలోని సీబీఎస్సీ విధానంలో డిగ్రీ అభ్యసించి ఉత్తీర్ణత సాధించని వారికి చివరి అవకాశం కల్పించిన ఒకటి, రెండు, మూడు, నాలుగు, ఐదు, ఆరు సెమిస్టర్ల బ్యాక్లాగ్ పరీక్షలను ఏప్రిల్ 4 నుండి నిర్వహించనున్నటుతెలిపారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

నవ తెలంగాణ-నార్కట్ పల్లి

నార్కట్ పల్లి మండలం చిప్పలపల్లి గ్రామం లో ఇటీవల అనారోగ్యంతో వలిగొండ శంకరయ్య భార్య పద్మ మరణించింది. గ్రామస్తులు అందరు కలిసి పెద్ద మనసుతో ఆర్థిక సహాయంగా 1.15.000 రూపాయలను మంగళవారం గ్రామ పెద్దలందరి సమక్షంలో వారి కుటుంబానికి అందజేశారు.

ఉపాధి పనులు కల్పించని సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి

- వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య

నవతెలంగాణ- మునుగోడు



ఉపాధి పనులను ప్రారంభించి అన్ని గ్రామాలలో కూలీలకు, పనులు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య డిమాండ్ చేశారు .మంగళవారం మునుగోడు మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉపాధి హామీ పనులను ఎక్కువ గ్రామాల్లో కల్పించడం లేదని ప్రధానంగా ఉపాధి హామీ క్షేత్రస్థాయి సిబ్బంది నిర్లక్ష్యం వల్ల పనులు దొరకక అనేకమంది పేదలు వలస బాట పడుతున్నారన్నారు. వలసలు నివారించడానికి వచ్చిన ఈ చట్టాన్ని సరిగ్గా అమలు చేయని అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్ లో రెండున్నర లక్షల కోట్లు అవసరం ఉండగా కేవలం 83 వేల కోట్లు కేటాయించిన ప్రభుత్వం వెంటనే కావలసిన నిధుల్ని కేటాయించాలని పెండింగ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్‌చేశారు. వేసవిలో పని ప్రదేశాలలో కూలీలకు టెంట్లు మంచినీరు సౌకర్యం మెడికల్ కిట్టు ఏర్పాటు చేయాలని ప్రతి కుటుంబానికి 200 రోజులు పని దినాలు కల్పించి ,రోజు కూలి 800 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండా శ్రీశైలం , ఫీల్డ్ అసిస్టెంట్ పరమేష్ , వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ అధ్యక్ష కార్యదర్శులు సింగపంగా ఎల్లయ్య , కట్టా ఎల్లమ్మ , సంఘ నాయకులు పగిళ్ల మల్లేష్ , సింగపంగా సుగుణమ్మ , చిలుకూరి చిన్న యాదమ్మ , చేకూరి కావ్య , పులకరం కనకమ్మ, నకరికంటి ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

డిస్ట్రిబ్యూటరీ-8,9 కాలువకు నీటివిడుదల

నవతెలంగాణ - పెద్దవూర



ఏఎమ్ఆర్ పి లోలేవల్ వరద కాలువ 8,9 డిస్ట్రిబ్యూటరీ కాలువ ద్వారా కుంకుడు చెట్టు లిఫ్టుకు మంగళవారం మాజీ మంత్రి జానారెడ్డి నీటి విడుదల చేయించారు.లిఫ్ట్ పరిధిలో మండలం లోని కుంకుడు చెట్టు తండా, చలకుర్తి, బెట్టెల తండా నేరటోని గూడెం, పూలగూడెం తిరుమల గిరి సాగర్ మండలం లోని గాత్ తండా, తూటిపేట తండా, రంగుళ్ల తండా, పాశంవారి గూడెం, పెద్దభాయ్ తండా, శ్రీరామ్?పల్లి ఎల్లాపురం, గరికనేటు తండా తిరుమలగిరి వరకు దాదాపు10 వేల ఎకరాల కు సాగునీళ్లు అందుతుంది .అయితే లిఫ్ట్ మోటార్ గత 15 రోజులుగా మరమ్మత్తులకు గురైంది. రైతులు నీటి విడుదల చేయాలని మంగళవారం మాజీ మంత్రి జానారెడ్డి ని కోరారు. దాంతో ఏఎం ఆర్పీ అధికారులతో మాట్లాడి వెంటనే కాలువకు నీటివిడుదల చేసేలా చేశారు.దీంతో రైతులు ఆనందం వ్యకం చేశారు.నీటి విడుదల అనంతరం కుంకుడు చెట్టుతండా వెళ్లి నీటివిడుదలను పరిశీలించి మాట్లాడారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. వారబంధి ప్రకారంనీటి విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ తుమ్మల పల్లి చంద్ర శేఖర్ రెడ్డి,మాజీ ఎంపీపి భగువాన్ నాయక్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు రమావత్ చందు,శ్రీ తిరుమల నాథ స్వామి ఆలయ చైర్మెన్ కల్లూరి వెంకటేశ్వర్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ నాయకులు దండు బిక్షం, పగడాల నాగరాజు, గ్రామ శాఖ అధ్యక్షులు మధు నాయక్, హేమ్లా, పగడాల తిరుమల వాసు,మండల యూత్ నాయకులు రమావత్ మల్నీ ఖార్జున్ నాయక్, రమావత్ లక్కా, బాలు, మాంగ్య, శ్రీను,లచ్చు, పకీరా, రైతులు పాల్గొన్నారు.

తాళ్లగడ్డలో మౌలిక వసతులు కల్పించండి

నవతెలంగాణ- మిర్యాలగూడ



పట్టణంలోని తాళ్లగడ్డలో మౌలిక వసతులు కల్పించాలని సీపీఐ(ఎం) వన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతం రెడ్డి కోరారు ప్రజా బాట భాగంగా మంగళవారం తాళ్లగడ్డలో సర్వే నిర్వహించారు కాలనీలో రోడ్లు డ్రెయినేజీ విధిదీపాలు లేవని దృష్టికి తీసుకొచ్చారు. పేదలకు కోసం తాళ్లగడ్డలో ఇందిరమ్మ కాలనీ ఏర్పాటు చేశారని ఆ కాలనీలో రోడ్డు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు ప్రధానంగా డ్రైనేజి సమస్య తీవ్రంగా ఉందని వీధి దీపాలు వెలగడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలు పేదలకు వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు జహంగీర్, కరీం తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల నిధుల దుర్వినియోగంపై విచారణ

నవతెలంగాణ - నాంపల్లి



మండలంలోని చిట్టెంపహాడ్ ప్రాథమిక పాఠశాలకు మంజూరైన అమ్మ ఆదర్శ పాఠశాల నిధులు దుర్వినియోగం అయ్యాయని అందిన ఫిర్యాదు పై కలెక్టర్ ఆదేశాల మేరకు నాంపల్లి ప్రత్యేక అధికారి శ్రీనివాస్ మంగళవారం చిట్టెంపహాడ్ పాఠశాలలో విచారణ చేపట్టారు. పాఠశాలకు మైనర్ మరమ్మతులు, మూత్రశాలల నిర్మాణం, మంచినీటి సదుపాయం కోసం, ఎలక్ట్రిసిటీ పనుల కోసం ఆరు లక్షల 50 వేల రూపాయలు అమ్మ ఆదర్శ పాఠశాల నిధులు మంజూరు కావడం జరిగింది. పాఠశాలకు చేయవలసిన ఎలక్ట్రిసిటీ పనులు చేయలేదని, మంచినీటి వసతి కల్పించవలసి ఉండగా పాత ట్యాంకుకు నల్ల కనెక్షన్లు ఇచ్చినట్లు, మోటర్ బిగించకుండా ఇటీవలనే ఎలాంటి కరెంట్ కనెక్షన్, పైప్ లైన్ కనెక్షన్ లేకుండా వాటర్ ట్యాంకులో ఒక పాత మోటర్ వేసి ఉంచినట్లు ప్రత్యేక అధికారి గుర్తించారు. మూత్రశాలలు నిర్మించవలసి ఉండగా నిర్మించకుండానే సగం పనులు చేసి పనులు పూర్తయినట్లుగా రిపోర్టు ఇవ్వటం ఏమిటని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అంటే విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఉంటారు కేవలం చైర్మన్, హెచ్ఎం తీర్మానం మేరకే నిధులు ఎలా డ్రా చేస్తారని గ్రామస్తులు అధికారులను నిలదీశారు. ఎం బి నమోదు చేసిన పనులపై పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టి నిజనిర్ధారణ చేయాలని, పాఠశాలకు ప్రహరీ నిర్మాణం చేయాలని, మూత్రశాలల నిర్మాణం చేపట్టాలని ప్రజలు అధికారులను కోరారు. విద్యాశాఖ నుండి అమ్మ ఆదర్శ పాఠశాలకు సంబంధించిన తీర్మానాలను తెప్పించుకొని, నమోదు చేసిన కొలతల పుస్తకాలను పూర్తిస్థాయిలో పరిశీలించి సమగ్ర నివేదిక జిల్లా కలెక్టర్ గారికి అందిస్తామని ప్రత్యేక అధికారి శ్రీనివాస్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి మేరి స్వర్ణకుమారి, మండల పంచాయతీ అధికారి ఝాన్సీ, పంచాయతీ కార్యదర్శి శివ కుమార్, మండల పరిషత్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, ఋషిపాక ఏడుకొండలు, గిరి స్వామి, బచ్చనబోయిన శ్రీశైలం, పందుల బిక్షం, అబ్బనబోయిన సైదులు, ఋషిపాక నరేష్, కృష్ణ, ఉగ్గపల్లి శ్రీను, వజ్జ వెంకట్ రెడ్డి, నరసింహ, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ విద్యుత్ డీఈ బదిలీ

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ విద్యుత్ డీఈ శ్రీనివాస సుధీర్ కుమార్ ను బదిలీ చేస్తూ ట్రాన్స్‌కో ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఐదు నెలల క్రితం మిర్యాలగూడలో విధులు చేపట్టిన ఆయనను భువనగిరి ఎస్పీ కార్యాలయానికి ఉన్నతాధికారులు బదిలీ చేశారు. కాగా అక్కడ పనిచేస్తున్న శ్రీనివాసచారిని మిర్యాలగూడ డీఈగా నియమించారు. సిబ్బంది ప్రమోషన్ల విషయంలో సరైన నిర్ణయం తీసుకోకపోవడంతో కొన్ని సంఘాల వాళ్ళు ఆందోళన చేయడం, పరస్పరం వినతి పత్రాల అందించడంతో ఉన్నత అధికారులు ఆయనను బదిలీ చేసినట్టు సమాచారం.



వెలిమినేడులో సమస్యలను పరిష్కరించాలని దీక్ష


నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని వెలిమినేడు గ్రామంలో 4రోజులుగా సమస్యలపై సర్వేలు నిర్వహించి మంగళవారం దీక్షలను ప్రారంభించి మాట్లాడుతున్న పార్టీ జిల్లా నాయకులు జిట నగేష్, మండల కార్యదర్శి కామ్రేడ్ అవిశెట్టి శంకరయ్య జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్, మాజీ మండల కార్యదర్శి ఆరూరి శ్రీను, దీక్షల అనంతరం పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.మాజీ ఎంపీటీసీలు నేలికంటి నర్సింహ, దేశబోయిన సరస్వతి, దేశబోయిన స్వరూప, శాఖ కార్యదర్శి పంది నరేష్, శాఖ కార్యదర్శి నాతి వెంకటరమయ్య శాఖ కార్యదర్శి సూరకంటి మోహన్ రెడ్డి, నాయకులు మామిడి రాములు,అరూరి నర్సింహ, సురకంటి బుచ్చి రెడ్డి, శంబయ్య, పొలగోని సత్తయ్య,మేడి యాదయ్య,ఆడెపు రమేష్, లింగయ్య,అంతటి సురేష్,మంకాల యాదయ్య, సైదులు పాల్గొన్నారు.

ఎండిన పంటలను,తాగునీటి వనరులను పరిశీలించిన అధికారులు

- నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ- చండూరు



ఇటీవల నవతెలంగాలో వచ్చిన పంటను కాపాడుకునేందుకు భగీరథ యత్నం, తాగునీటికి కటకట కథనానికి అధికారులను కథనంలో రెండు రోజులుగా వచ్చిన వరుస కథనాలకు అధికారులు స్పందించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రామచంద్రం, సూపర్డెంట్ నరసింహ, పంచాయత్ సెక్రటరీ సందీప్ ఎండిపోయిన బోర్లను పరిశీలించారు. గ్రామంలో నీటి సమస్యను అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి తాగునీరు అందించే దిశగా ఆ గ్రామంలో సబ్ స్టేషన్ లో ఉన్న బోరును పరిశీలించారు. బోరులో నీరు ఉన్నప్పటికీ మోటార్ రిపేర్ కావడంతో అదే స్థానంలో కొత్త మోటర్ ఏర్పాటు చేయడానికి అధికారులు ప్రయత్నం చేస్తున్నారు. త్వరలో కొత్త మోటార్ బిగించి గ్రామానికి నీళ్లు అందిస్తామని అధికారులు నవ తెలంగాణకు తెలిపారు.

గీత మారని జీవనం..!

లిక్కర్ దెబ్బకు గీత కార్మికులు విలవిల

ఇబ్బందుల్లో గీత కార్మికులు

నవతెలంగాణ -పెద్దవూర

ఒకప్పుడు కల్లుగీత వృత్తినినమ్ముకొని నాలుగు రాళ్ల సంపాదించుకున్న గీత కార్మికుల జీవనం కష్టతరంగా మారింది. గ్రామంలో మద్యం పుష్కలంగా లభిస్తుండడంతో ఆనారోగ్యాన్నిచ్చే మత్తు పదార్థాలకు ప్రజలు అలవాటు పడి ఆరోగ్యాన్ని ప్రసాదించే ప్రకృతి వరప్రసాదమైనకల్లు సేవించేందుకు అనాసక్తి చూపుతున్నారు. దీంతో వృత్తిని వదులుకోలేక భారపు ఆర్థిక పరిస్థితుల్లో గీత కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో ఈ వృత్తిని నమ్ముకొని జీవిస్తున్న కుటుంబాలు 300 లకు పైగా ఉన్నాయి. వేరే ప్రాంతాల నుంచి వచ్చి సీజన్లో తాటి, ఈత కల్లును తీస్తూ జీవనం సాగిస్తున్న కుటుంబాలు మరో 50 మందికి పైగా ఉన్నారు. తాటి,ఈత చెట్లు పొలాల గట్ల మీద పెంచే వారి సంఖ్య తగ్గతుండడంతో రోడ్డున పడ్డాయి.

నియోజకవర్గంలో మండలానికి 3,పెద్ద మండలమైతే 4 వైన్ షాపులు వెలిసాయి.గత పదేళ్ళలో ఉమ్మడి జిల్లాలో ఏకంగా 300 వైన్ షాపులు,150 బర్ అండ్ రెస్టారెంట్లు పెరిగాయి.వాటితో పాటు ఈ పదేళ్ల కాలంలో ఒక్కొక్క గ్రామం లో 10 కంటే ఎక్కువ బెల్టు షాపులు వెలిసాయి. దాంతో కల్లు గీత కార్మికుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది.

పెద్దవూర మండలంలో

మండలంలోని సంగారం,కొత్తలూరు, పెద్దవూర, పినవూర, తుంగతుర్తి పోతుకూరు, ఈదులగూడెం, పులిచర్ల, ఊట్లపల్లి, బసిరెడ్డిపల్లి, బోనూతలగ్రామాల్లో దాదాపు 300 గీత కార్మిక కుటుంబాలున్నాయి. తాటి, ఈత చెట్లను నమ్ముకొని కుటుంబాలు ఈ జీవనం సాగిస్తున్నాయి. ఒకప్పుడు కనుచూపు మేరలో ఈతవనాలు కన్పించేవి. కానీ నేడు ఆ పరిస్థితి కన్పించడం లేదు. కల్లుకు ఆదరణ తగ్గడంతో తాటి, ఈత వనాలు సైతం దశాబ్దాలకాలంగా ఉన్న తాటి, ఈత చెట్లు తొలగిస్తున్నారు. భూముల్లో అడ్డంగా ఉంటున్నాయని, వాటి నీడ పంట పొలాలపైకి వస్తుందని, దీంతో పంటలు సక్రమంగా పండటం లేదనే ఉద్దేశంతో రైతులు గట్లమీద తాటి, ఈత చెట్లుకు తొలగిస్తున్నారు. దీంతో భవిష్యత్లో ప్రకృతి వరప్రసాదమైన కల్లు చెట్లను ఎక్కే క్రమంలో గీత కార్మికులు ప్రమాదవశాత్తు జారీపడి మృతిచెందిన ఘటనలు ఉన్నాయి.

కార్మికులు దక్కని ప్రతిఫలం

ఎంత కష్టాన్ని సైతం లెక్క చేయకుండా తాటిచెట్లనుఎక్కి గీత గీస్తున్న వారికీ ప్రభుత్వ ప్రతిఫలం దక్కడం లేదు. ఈ వృత్తిని చేసేందుకు గీత కార్మికులు చాలా మంది అంతగా ఆసక్తి చూపడం లేదు. దీంతో మండలంలో గీత కార్మికుల కుటుంబాల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. జీవనం గడవక కూలిపనికి వెళు న్నారు. మొదట్నుంచి ఉన్న వృత్తిని కోల్పోయి వేరే పనుల్లో నిమగ్నమౌతున్నారు. దీంతో వారి బతుకులు, వారి కుటుంబాలు వీధిన పడ్డాయి. గీత కార్మికులను ఆదుకోవాలని కోరుతున్నారు.



కల్లుకు ఆదరణ తగ్గింది : గూడపురి కృష్ణయ్య -బాసోని బావి



మాది నల్గొండ జిల్లా కట్టంగూరు గ్రామం 22 ఏళ్ల నుంచి పెద్దవూర మండలం కోమటి కుంట తండా పంచాయతీ పరిదిలోని బాసోని బావి స్టేజీ వద్ద వుంటూ గీతవృత్తిని నమ్ముకొని ఏండ్లుగా పని చేస్తున్నా గతంలో పరిస్థితి బాగా ఉండేది. ఇప్పుడు గ్రామ గ్రామాన చెట్లను తీసేస్తున్నారు. దీంతో కల్లు రావడం తగ్గింది. దీనికి తోడు వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండటం లేదు. రోజుకు రూ. 200 నుండి రూ.300 రావడం లేదు.

-గీత కార్మికులకు భరోసా కల్పించి ఆదుకోవాలి
మారపాక శీనయ్య పులిచర్ల



రోజుకు రూ. 200 నుండి రూ.300 ఆదాయం మాత్రమే వస్తుంది. దాదాపు 20 చెట్లు ఎక్కి దిగాల్సి వస్తోంది. ఈ క్రమంలో ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రాణాలు పోవాల్సిందే. మమల్ని అన్ని విధాలుగా ఆదుకోవాలి.

శ్రావణ్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్

కాంగ్రెస్ పట్టణ నాయకులు, మాజీ కౌన్సిలర్ కస్తాల శ్రావణ్ కుమార్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పార్టీకి తీరని లోటని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఎస్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానికంగా శ్రావణ్ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టకాలంలో కూడా కాంగ్రెస్ పార్టీలో కొనసాగి ప్రజాసమస్యల పరిష్కారం కోసం కృషి చేయడంతో పాటు పార్టీ అభివృద్ధికి పాటుపడ్డాడని కొనియాడారు. ఆయన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అదేవిధంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కూడా శ్రావణ్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు.

విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు ఎక్కడ ?

నవతెలంగాణ-తుంగతుర్తి



అధికారంలోకి వస్తే అది చేస్తాం, ఇది చేస్తాం అంటూ అరచేతిలో వైకుంఠం చూపిన కాంగ్రెస్ తీరా అధికారంలోకి వచ్చాక హామీలకు ఎగనామం పెట్టిందని టీఆర్ఎస్వీ నాయకులు ఆరోపించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ విద్యార్థినులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరుతూ మండల కేంద్రంలో మంగళవారం విద్యార్థులు ఫ్లకార్డులు చేతబూని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం విద్యార్థులకు స్కూటీలు, విద్యాభరోసా అందించాలన్నారు. గురుకుల పాఠశాలల్లో వసతులు మెరుగుపర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తుంగతుర్తి మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్ టిఆర్ఎస్వి నాయకులు ఉప్పుల నాగమల్లు, గోపగాని వెంకన్న, మల్లేష్, రవికుమార్, రాంబాబు, విద్యార్థినులు మల్లెపాక శృతి, వర్ష, కీర్తన, కావ్య పాల్గొని నిరసన తెలియజేశారు.

మహాలక్ష్మి.. అందేనా ?



- సమస్యల మధ్య ప్రభుత్వం, ఆశలు కల్పిస్తుందా
- మహిళల నిరీక్షణకు తెరపడే రోజు ఎప్పుడు ?
- రూ.2,500 కోసం ఆశతో ఎదురుచూస్తున్న మహిళలు
- ప్రజాపాలనలో పథకానికి సుమారు 90 లక్షల ధరఖాస్తులు
- ఎన్నికల హామీ.. అమలులో జాప్యం: ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మీ

నవ తెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రంలోని మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదించిన 'మహాలక్ష్మి' పథకం ఇంకా పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోలేదు. ఎన్నికల హామీగా ప్రకటించిన ఈ పథకం కింద అర్హత కలిగిన మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం అందించాలనుకున్నారు. అయితే రోజులు, నెలలు గడుస్తున్నా ఈ పథకం గురించి ఇప్పటి వరకు అధికారిక ఉత్తర్వులు విడుదల కాలేదు. ఇటివలే జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అయినా పథకం అమలుకు ప్రభుత్వం పూనుకుంటుందని మహిళలు భావించారు. మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో జరిగిన ప్రత్యేక సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకం గురించి కనీసం ఊసే ఎత్తక పోవడం గమనార్హం. ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడుస్తున్నా పథకం అడుగు ముందుకు సాగలేదు. తెలంగాణలో కోటి 62 లక్షలకు పైగా మహిళలు ఉండగా అందులో ప్రజాపాలనలో భాగంగా దాదాపుగా 90 లక్షల మంది మహిళలలు దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం. ఈ క్రమంలో లక్షలాది మంది మహిళలు ఈ పథకం కోసం ఎదురుచూస్తున్నారు. పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను రూపొందించడంలో జాప్యం జరుగుతుండటంతో, పథకం అమలుపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పథకం అమలు ఆలస్యం కావడానికి ప్రధాన కారణం ఆర్థిక భారం అని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

ఎన్నికల హామీ నెరవేరుతుందా..!

కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీల హామీలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లింది. వీటిని నమ్మిన ప్రజలు పదేండ్లు పాలించిన బీఆర్ఎస్‌ను ఓడించి రాష్ట్ర ఏర్పాటు తర్వాత మొదటిసారి కాంగ్రెస్‌కు పట్టం గట్టారు. అధికారాన్ని చేపట్టిన కాంగ్రెస్ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకూడదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీల అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఒక్కోటిగా హామీలను అమలు చేస్తున్నారు. ఇప్పటికే మహాలక్ష్మి పథకంలో కీలకమైన రెండు హామీలను తెలంగాణ మహిళలు పొందుతున్నారు. వాటిల్లో టీజీఎస్ ఆర్టిసిలో మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్నారు. అలాగే అర్హులకు గ్యాస్ సిలిండర్‌ను రూ.500లకు సబ్సిడీతో అందిస్తున్నారు. మహాలక్ష్మి పథకంలో ఇక నెలనెలా మహిళలకు రూ.2,500 హామీ మాత్రమే మిగిలింది. దీన్ని కూడా త్వరలోనే అమలుచేస్తామని మహిళల ఖాతాల్లో త్వరలోనే డబ్బులు పడతాయని సీఎం రేవంత్ ప్రకటించారు. కానీ ప్రధాన హామిలో భాగమైన మహాలక్ష్మి రూ.2500 పథకం మాత్రం నేటికీ పట్టాలెక్కలేదు. హామీని అమలు చేయక పోవడంతో మహిళల్లో అసంతృప్తి పెరుగుతోంది. పథకానికి సంబంధించిన ఖచ్చితమైన తేదీని ప్రభుత్వం ఇప్పటికీ ప్రకటించలేదు. అయితే, అసలు ఇది అమలవుతుందా ? లేక ఎన్నికల హామీగానే మిగిలిపోతుందా ? అన్నది తేలాల్సి ఉంది.

ఆశలు మహాలక్ష్మిపైనే..

ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారిలో మధ్యతరగతి ,పేద కుటుంబాల మహిళలు వున్నారు. నిత్యావసరాల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో రూ.2,500 నెలసరి ఆదాయం జీవితంలో కొంత ఊరటనిస్తుందని వారు భావిస్తున్నారు. ప్రత్యేకంగా వ్యవసాయ కార్మిక మహిళలు, చిరుద్యోగస్తులు, అనధికారిక రంగంలో పని చేసే మహిళలు ఈ పథకాన్ని ఆశించి ఉన్నారు. పథకం ద్వారా తమకు ఆర్థిక భద్రతను అందించడంతో పాటు జీవన ప్రమాణాలను మెరుగు పడతాయని మహిళలు భావిస్తున్నారు.

ఆర్థిక సమస్యల మధ్య ప్రభుత్వం.. పథకం అమలయ్యేనా ?

మహాలక్ష్మి పథకం అమలు ఆలస్యం కావడానికి ప్రధాన కారణం ఆర్థిక ఇబ్బందులనే తెలుస్తోంది. రాష్ట్ర ఖజానాపై పెద్ద భారం పడుతుందని, అందుకే కొన్ని నిబంధనలను నిర్దేశించాల్సి వస్తుందని అధికార వర్గాలు చెబుతున్నాయి.

సూర్యాపేట జిల్లాలో 3 లక్షల 18 వెల 54 మంది మహిళల నిరీక్షణ

మహాలక్ష్మి పథకానికి సూర్యాపేట జిల్లాలో 3 లక్షల 18 వెల 54 మంది మహిళలలు ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నారు. అయితే, ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసి స్థానిక సంస్థలకు సిద్ధమవుతున్న ప్రభుత్వం ఇంకా పథకాన్ని అమలు చేయక పోవడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

మహిళలకు వెంటనే రూ.2500 ఇవ్వాలి: మట్టి పెల్లి నీలిమ (గృహిణి-సూర్యాపేట)



ప్రభుత్వం మహిళలకు ఇస్తామన్న రూ.2,500లను వెంటనే అందించాలి. ఎన్నికల సమయంలో ఈ పథకాన్ని ప్రధాన హామీగా ప్రచారం చేసిన కాంగ్రెస్ ఇప్పటివరకు పథకాన్ని ప్రాంభించక పోవడం అన్యాయం. పెరిగిన ధరల కారణంగా కుటుంబ ఖర్చులు పెరిగిపోతున్నాయి. ప్రభుత్వం పథకం అమలు చేస్తే 2,500 కుటుంబానికి ఆసరాగా ఉంటుంది. కాంగ్రెస్ హామీ మేరకు ఈ పథకం పూర్తి స్థాయిలో అమలైతే మహిళలకు ఆర్థిక భద్రత కలిగించే అవకాశముంది.

హామీ అమలులో చేయడంలో ప్రభుత్వం విఫలం: ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మీ



ఎన్నికల ముందు కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది. ఆరు గ్యారెంటీలలో ఏ పథకం కూడా పూర్తి స్థాయిలో అమలుకు నోచుకో లేదు. ప్రధానంగా మహాలక్ష్మి పథకంలో ప్రతి మహిళకు రూ.2500 ప్రతి నెల ఇస్తామని కాంగ్రెస్ చెప్పింది. కాగా అధికారం చేపట్టి 15 నెలలు దాటినా ఇంకా పథకం ఆచరణలో కనబడడం లేదు. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న మహిళలకు ఇది చాలా ఉపయోగకరమైన పథకం. పథకాన్ని అమలు చేసేలా రాష్ట్ర వ్యాప్తంగా మహిళలతో కలిసి ఉద్యమిస్తాం.

డబుల్ బెడ్రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు

నవ తెలంగాణ-నూతనకల్



గత ప్రభుత్వ నిర్మాణం చేపట్టిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల ను అర్హులైన పెద ప్రజలకు పంపిణీ చేయాలని సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు., మంగళవారం సిపిఎం పార్టీ చేపట్టిన పోరుబాటలో భాగంగా మండల పరిధిలోని చిల్పకుంట్ల లో గత ప్రభుత్వం నిర్మాణం చేపట్టిన 34 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ను సిపిఎం పార్టీ బృందం తో పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాల క్రితం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లు శిదిలావస్థ కు చేరాయని అవి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారాయని తెలిపారు. గ్రామస్తులు పశువులకు పాకగా ఈ ఇండ్ల ను ఉపయోగిస్తున్నారని తెలిపారు. అలాగే తెలంగాణ సాయద పోరాట తొట్ల మల్సూర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని అన్నారు. మండల పరిధిలోని చిల్పకుంట్లలో మాల్సూర్ వర్ధంతి సందర్భంగా ఆయన స్తూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. నాడు నైజాం రాజాకార్లకు వ్యతిరేకంగా సాయుధ పోరాటంలో చివరి వరకు పోరాడినారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి మండల కమిటీ సభ్యులు తోట్ల లింగయ్య గ్రామ కార్యదర్శి బొజ్జ శ్రీను శాఖ కార్యదర్శి లు బత్తుల తిరుమలేష్ గజ్జల శ్రీనివాస్ రెడ్డి ముండ్ల సంజీవ పోలేపాక శ్రీను బాణాల విజయ్ ఉప్పుల పరమేష్ కట్ట నర్సిరెడ్డి బద్దం రాంరెడ్డి వెంకట ముత్యం ఇరుగు రమేష్ పంతం ఏల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ



నవతెలంగాణ పెనపహాడ్

ప్రభుత్వాలు మారినా పాలకుల విధానాలు, బుద్ధి మాత్రం మారడం లేదని, ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామంలో ప్రజాసమస్యలపై సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి మాట్లాడారు. అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ కార్యకర్తలకే పథకాలను వర్తింప చేస్తున్నారని, దీని ద్వారా అర్హులైన పేదలకు అన్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం అర్హులైన పేదలు ఏండ్లుగా ఎదురుచూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలలో నిర్దిష్టంగా ఏ ఒక్క హామీ అమలు చేయలేదన్నారు. హామీల అమలుకోసం సీపీఐ(ఎం) పోరుబాట నిర్వహిస్తుందని, ఈనెల 26న సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించబోతున్నామని తెలిపారు. ప్రజా సమస్యలను పట్టించుకోకపోతే గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి కూడా పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి అయితబోయిన సత్యం, వెంకన్న, వార్డ్ మెంబర్ తారమ్మ, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ధనియాకుల శ్రీనివాస్, నకెరెకంటి నర్సయ్య, దొంతగాని శ్రీనివాస్, నాకెరేకంటి సత్యం, పద్మ, వీరాస్వామి, పద్మ ప్రియా, ఉమా, గోపి పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

- సీపీఐ(ఎం) వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్

నవతెలంగాణ-సూర్యాపేట



అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్ అన్నారు. మంగళవారం స్థానిక 23 వార్డులో పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ పథకం ద్వారా ఇండ్లు కట్టిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతున్న నేటికీ ఏ ఒక్కరికి ఇల్లు నిర్మించిన పాపాన పోలేదన్నారు. రాష్ట్రంలో 30 లక్షల కుటుంబాలు సొంత ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మండలానికి ఒక గ్రామంలో మాత్రమే ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెప్పడం సమంజసం కాదన్నారు. అర్హులైన పేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ప్రజా సమస్యలను పరిష్కరించాలని లేనియెడల ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్మిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు మామిడి పుల్లయ్య, కప్పల సత్యం, మల్లేష్, వెంకటమ్మ, మల్లమ్మ, పద్మ, కవిత తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌కు పేరు వస్తుందనే నీళ్లు ఇవ్వడం లేదు



బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్

నవ తెలంగాణ-సూర్యాపేట

కాళేశ్వరంలో కూలిన పిల్లర్‌కు రిపేరు చేయిస్తే నీళ్ల ఇవ్వాల్సి ఉంటుందని దాని వల్ల కేసీఆర్‌కు పేరు వస్తుందనే దుర్బుద్ధితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీళ్ల ఇవ్వకుండా పొలాలను ఎండ బెడుతున్నాడని రాజ్యసభ మాజీ సభ్యులు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ విమర్శించారు. మంగళవారం బీఆర్ఎస్ స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలో ఎస్సారెస్పీ కింద తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ ప్రాంతాల్లో పంటలు పండక పశువులను మేపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల మాజీ మంత్రి జగదీష్ రెడ్డి తో పాటు మాజీ ఎమ్మెల్యేలు రైతుల పంట పొలాలను సందర్శించారని పేర్కొన్నారు. పంట నష్టపరిహారాన్ని అంచనావేసి వెంటనే పరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతు భరోసా మూడు వేల పది కోట్లు ఇవ్వాల్సి ఉండగా 1800 కోట్లు ఇచ్చి ఎగనామం పెట్టారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు 1,52,000 కోట్ల అప్పు చేసిందని నిర్దిష్టంగా దేనికి ఖర్చు చేసిందో చెప్పలేదని విమర్శించారు. గురుకులాల్లో నేటి వరకు 45 మంది విద్యార్థులు చనిపోయారని పేర్కొన్నారు. 456 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిచి రైతులకు నీళ్లు ఇవ్వాలని, లేని పక్షంలో పంట నష్టపరిహారాన్ని అంచనా వేసి ఎకరానికి 30 వేలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ జడ్పిటిసి జిడి బిక్షం, ఆత్మకూర్ ఎస్ మండల అధ్యక్షుడు తూడి నరసింహారావు, జిల్లా బిఆర్ఎస్ నాయకులు లవకుశ పాల్గొన్నారు.

గిరిజనులపై దాడులను అరికట్టాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

లంబాడీల,గిరిజనులపై రోజురోజుకు జరుగుతున్న దాడులను అరికట్టాలని లంబాడి విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు ధరావత్ బాలు నాయక్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను కలసి లంబాడి గిరిజనలు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రం అందజేసి మాట్లాడారు. జనాభా ప్రాతిపదికన గిరిజనులకు లంబాడీలకు రిజర్వేషన్ పెంచాలని సూచించారు. వినతిని అందజేసిన వారిలో కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాయకులు సురేష్ నాయక్ లంబాడి విద్యార్థి సేన జిల్లా అధ్యక్షులు హరీష్ నాయక్ నాయకులు నరసింహ నాయక్ పాల్గొన్నారు.

అసంపూర్తి అంగన్వాడీ భవనాలను పూర్తి చేయాలి



నవతెలంగాణ-మోతె

మండలంలో అసంపూర్తిగా వదిలేసిన 15 అంగన్వాడి భవనాలకు బడ్జెట్ మంజూరు చేసి పూర్తి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపెల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని రాఘవపురం గ్రామంలో ప్రజా పోరు యాత్ర ప్రారంభించి మాట్లాడారు. 2018 సంవత్సరంలో మండలంలో 12 గ్రామాల్లో 15 అంగన్వాడి కేంద్రాలకు నూతన భవనాలు మంజూరు చేసి కొంత భాగము పూర్తిచేసి అసంపూర్తిగా వదిలారున్నారు. క్రీడ మైదానాల్లో క్రీడా వస్తువులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కిన్నెర పోతయ్య కే సత్యనారాయణ కొమ్ము క్రాంతి కుమార్, ఒగ్గు సైదులు పద్మ పాల్గొన్నారు.

తుంగతుర్తి పోలీస్ స్టేషన్లో యువకుడి ఆత్మహత్యాయత్నం





నవతెలంగాణ-తుంగతుర్తి

అత్తింటివారు కొట్టారని, మరోవైపు పోలీసులు స్టేషన్‌కు రావాలంటూ చేసిన ఫోన్ కాల్‌లకు భయపడి ఓ యువకుడు పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ ఘటన సోమవారం రాత్రి స్థానిక పోలీస్ స్టేషన్లో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై క్రాంతి కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని రావులపల్లి గ్రామానికి చెందిన గొల్లపల్లి నాగయ్యకు అడ్డగూడూరు మండలం లక్ష్మీదేవి గూడెం గ్రామానికి చెందిన యువతితో మూడు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. ఈ క్రమంలో వారి కాపురంలో కలహాలు జరిగి జనవరిలో అతడి భార్య తల్లిగారింటికి వెళ్ళింది. అతడు తన భార్యను కాపురానికి రమ్మని పిలవటానికి సోమవారం అత్తగారింటికి వెళ్ళాడు. ఈ క్రమంలో మాట మాట పెరిగి అత్తింటి వారు కొట్టారు. అంతేకాక అత్తింటివారు ఫిర్యాదు చేయడంతో అడ్డగూడూరు పోలీసులు స్టేషన్‌కి రావాలని ఫోన్ చేయడంతో భయపడిన నాగయ్య తుంగతుర్తి పోలీస్ స్టేషన్‌కు చేరుకొని వంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడని తెలిపారు. వెంటనే స్పందించిన పోలీసులు అతడిని రక్షించి ప్రథమ చికిత్స చేయించి అతడి నుండి ఫిర్యాదు తీసుకొని ఏరియా ఆసుపత్రికి పంపినట్లు ఎస్సై తెలిపారు. ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించిన వ్యక్తి ఎప్పుడు కూడా అతడి కాపురం విషయంలో ఫిర్యాదు చేయలేదని తెలిపారు.

ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కల్పించాలి

జిల్లా ఉద్యానవన అధికారి తీగల నాగయ్య

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



ఆయిల్ పామ్ సాగు పైన రైతులను చైతన్యం చేసేందుకు కరపత్రాలతో గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి రైతులలో అవగాహన కల్పించాలని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి తీగల నాగయ్య అన్నారు.మంగళవారం రాష్ట్ర ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన ఆయిల్ పామ్ తోటల కరపత్రం ని ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రానున్న వేసవి కాలం లో గ్రామాల్లో సభలు, సమావేశాలు పెడుతూ రైతులకు ఆయిల్ పామ్ పంట సాగు తో వచ్చే లాభాలను వివరించాలని కోరారు.ఈ కార్యక్రమం లో సాంకేతిక ఉద్యాన అధికారి ముత్తినేని మహేష్ పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ మేనేజర్ జే హరీష్, జూనియర్ మేనేజర్ శశి కుమార్, సూపరిండెంట్ నరహరి ఎం ఐ ఇంజనీర్ నరేష్, ఏవో మురళి, జూనియర్ అసిస్టెంట్ ఝాన్సీ, క్షేత్ర సహాయకులు రంగు ముత్యంరాజు, యానాల సుధాకర్ రెడ్డి, వంగూరి లక్ష్మినారాయణ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

అట్రాసిటీ బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి



- తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య

నవ తెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ బాధితులకి సత్వర న్యాయం జరిగేలా చూడాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలపై ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు నీలాదేవి, శంకర్, రాంబాబు నాయక్, లక్ష్మి నారాయణలతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌళిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీలకి సంబదించిన భూములపై కేసులు త్వరగా పరిష్కరించాలని, పియమ్ అజయ్ పథకం కింద లబ్ధిదారులను త్వరగా ఎంపిక చేసి వారి బోర్లు ద్వారా భూములకి సాగునీటి వసతి ఏర్పాటు చేయాలన్నారు. ఇటీవల పరువు హత్యకి గురైన మాల బంటి అలియాస్ కృష్ణ కేసు గురించి చైర్మన్ మాట్లాడుతూ పాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు కి ప్రతిపాదనలు పంపాలని, నిందుతులకి వెంటనే శిక్ష పడేలా చూడాలని, బాధితరాలైన భార్గవికి ఉద్యోగం, ఇల్లు, పెంక్షన్, భద్రత, వ్యవసాయ భూమి లాంటివి కల్పించాలని సూచించారు. ఇట్టి కేసు విషయంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ చాలా మంచిగా పనిచేసి భార్గవికి వెంటనే ఆర్థిక సహాయం చేసారని, కేసులో పురోగతి తెస్తున్నారని తెలిపారు.

పోలీస్ లు స్టేషన్ కి వచ్చే ప్రతి ఒక్కరితో మర్యాద గా కూర్చోబెట్టి మాట్లాడితే సగం కేసు పూర్తి అవుతుందన్నారు. , ఎస్ సి, ఎస్ టి అట్రాసిటీ చట్టం పై అధికారులు ప్రజలకి అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతినెల చివరి రోజున ఖచ్చితంగా పౌర హక్కుల దినోత్సవం జరిగేలా చూడాలని, హెడ్ కానిస్టేబుల్ ఆర్ఐల ద్వారా నిర్వహిస్తున్నారని అలా చేయకుండా తహసీల్దార్, ఎస్ఐలు పౌరహక్కుల దినోత్సవంకి హాజరు అయి ప్రజలకి చట్టం పై అవగాహన కల్పించాలని సూచించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జిల్లాలోని వివిధ శాఖలచే ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి, సంక్షేమంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కమిషన్ చైర్మన్‌కి వివరించారు. జిల్లాలోని సోషల్ రెసిడెన్షియల్ స్కూల్ , ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలు,హాస్టల్స్ లను ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేసి ఆకస్మికంగా తనిఖీలు చేస్తున్నామని ఎక్కడైనా పొరపాట్లు జరిగితే ఒక్క అవకాశం ఇచ్చి మరలా జరిగితే అట్టి వారికి తప్పును బట్టి షోకాజ్ నోటిస్‌లు, సస్పెండ్ లాంటి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

జిల్లా పరిశ్రమల కేంద్రం ద్వారా ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకి మైక్రో, స్మాల్ ఇండస్ట్రీస్, మీడియం ఇండస్ట్రీస్ కేటాయించటం జరిగిందని, టి ప్రైడ్ ద్వారా ఎస్ సి 97 యూనిట్స్, ఎస్ టి 349 యూనిట్స్ మంజూరు చేశామని అబ్కారి శాఖ ద్వారా ఎస్ సి వారికి 10,ఎస్ టి వారికి 3 షాప్స్ కేటాయించామని తెలిపారు. ఎస్‌హెచ్‌జిలలో ఎస్‌సి వారు 23209, ఎస్‌టి వారు 20584 మంది ఉన్నారని, ఎస్ సి 26811, ఎస్‌టి 17429 మందికి పింఛన్స్ ఇస్తున్నామని తెలిపారు. మాలబంటి అలియాస్ కృష్ణ కేసు వివరిస్తూ భార్గవి విద్య అర్హత మేరకు సర్టిఫికెట్ పరిశీలించి ఉద్యోగం కల్పిస్తామని, కేసారంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని, వారి ఇంటి వద్ద 8 సిసి కెమెరాలు ఏర్పాటు చేశామని, పోలీస్ భద్రత కల్పిస్తున్నామని తెలిపారు. అనంతరం కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ ఇప్పటివరకు 25 జిల్లాలలో సమావేశంలు నిర్వహించామని ఇంత చక్కగా అన్ని శాఖలు సమన్వయం చేసుకుంటూ మంచిగా ఎస్ సి, ఎస్ టి సంక్షేమం పై పిపిటి, బుక్ లెట్ తయారు చేసింది సూర్యాపేట జిల్లా కలెక్టర్ మాత్రమే అని అభినందిస్తు ఇలాగే అధికారులు కష్టపడి జిల్లాను అభివృద్ధిలో ముందంజలో ఉంచాలని తెలుపుతూ కలెక్టర్‌ని ఘనంగా చైర్మన్, సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పి కే నరసింహ, అదనపు ఎస్పి నాగేశ్వరావు, కమిషన్ సభ్యులు రాములు నాయక్, శంకర్, ఎస్ సి అభివృద్ధి అధికారి లత, ఎస్‌టి అభివృద్ధి అధికారి శంకర్, ఎస్ సి కార్పొరేషన్ ఈడి శ్రీనివాస్ నాయక్, యల్‌డి యమ్ బాపూజీ,జి యమ్ సీతారాం నాయక్,డి ఎస్ పి లు, ఆర్డీఓ లు, తహసీల్దార్ లు,అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గంజాయి కేసులో ఐదుగురు అరెస్ట్

- లక్ష విలువ గల 9.8 కేజీల గంజాయి, ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం
- జిల్లా ఎస్పీ కె నరసింహ

నవ తెలంగాణ-సూర్యాపేట



గంజాయి రవాణా, వినియోగం కేసులో ఐదుగురు నిందితులను మంగళవారం కోదాడ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుండి లక్ష విలువ గల 9 కేజీల 860 గ్రాముల గంజాయి, ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. జిల్లా పోలీసు కార్యలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసు వివరాలను జిల్లా ఎస్పీ కె.నరసింహ వెల్లడించారు. ఆంధ్రాలోని కృష్ణ జిల్లాకు చెందిన మల్లెడ వెంకట వంశీ, గోకులముడి ఆనంద్‌లు ఆంధ్ర, ఒరిస్సా బార్డర్ నుంచి గంజాయిని తీసుకువచ్చి చిన్న చిన్న పాకెట్‌లు చేసి హైదరాబాద్‌లో విక్రయించాలని అనుకున్నారు. గంజాయి అలవాటు ఉన్న వారికి అమ్మి ఎక్కువ డబ్బులు వస్తాయని భావించి కృష్ణ జిల్లా పెనమూరు మండలానికి చెందిన చౌరగుడి తేజతో కలిసి విజయవాడ నుండి హైదరాబాద్‌కు బస్‌లో బయలు దేరారు. మార్గమధ్యలో కోదాడ శివారులోని ఉన్న దుర్గాపురం ఎక్స్ రోడ్ వద్ద బస్‌దిగి రోడ్ ప్రకన ఉన్న మామిడి తోటలోకి సంపత్, హేమన్ నర్సింహా సాయి, కృష్ణ చైతన్య, భాస్కర్‌లతో కలిసి వెళ్ళి వారికి గంజాయి త్రాగడానికి ఇచ్చారు. కాగా నమ్మదగిన సమాచారం పై సోమవారం మధ్యాహ్నం 1 గంట సమయంలో కోదాడ టౌన్ ఎస్ఐ సైదులు వారిని పట్టుకున్నారు. ఈ కేసులో మల్లెడ వెంకట వంశీ, గోకులముడి ఆనంద్‌లు పరారు కాగా మిగతా ఐదుగురు ని అరెస్ట్ చేసి వారి నుండి లక్ష రూపాయలు విలువ చేసే 9 కేజిల 860 గ్రాముల గంజాయి, ఐదు సెల్ ఫోన్ల ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను పట్టుకున్న కోదాడ టౌన్ ఎస్ఐ ఎస్.కె సైదులు,యస్సై లింగయ్య, హెడ్ కానిస్టేబుల్ బి.శ్రీనివాస్, వి.రామ రావు, కానిస్టేబుల్స్ సతీష్ నాయుడు, యెల్లారెడ్డి , యస్.కె ఫరీద్, శివ కుమార్ ,నాగేంద్ర బాబు, పర్యవేక్షణ చేసిన సిఐ టి.రాముని ఎస్పీ అబినందించారు. ఈ సమావేశంలో అధనపు ఎస్పీ నాగేశ్వరావు, కోదాడ డివిజన్ డిఎస్పీ శ్రీధర్ రెడ్డి, కోదాడ పట్టణ ఇన్స్పెక్టర్ రాము తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మున్సిపల్ లో సోమవారం రాత్రి 12 వ వార్డులో ఇటీవల మృతి చెందిన డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి భువనగిరి గణేష్ కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు మల్లెల శ్రీకాంత్ పరామర్శించారు.ప్రగాఢ సాను భూతి సంతాపం తెలియ జేశారు. మల్లెల ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మొరిగాడిరమేష్, భువనగిరి శ్రీకాంత్, మహ్మద్ జలీల్, వెళ్ళ నవీన్,పల్లె భరత్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



రాచకొండ కమిషనర్‌ను కలిసిన నూతన డీసీపీ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



రాచకొండ కమిషనరేట్‌పరిధిలోని యాదాద్రి భువనగిరి జోన్ నూతన డీసీపీగా నియమితులైన అక్షాంశ్ యాదవ్ మంగళ వారం రాచకొండ కమిషనరేట్ కమిషనర్ సుధీర్‌బాబును సీపీ క్యాంప్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిశారు. సీపీ సుధీర్ బాబుకు నూతన డీసీపీ పూలబొకే అందజేశారు. ఈ సందర్భంగా యాదాద్రి జోన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని, నేరశాతం తగ్గింపునకు అన్ని రకాల చర్యలు చేపట్టాలని కమిషనర్ సూచించినట్టు తెలిపారు. విజిబుల్ పోలీసింగ్‌కు అధికప్రాధాన్యం ఇవ్వాలని, మహిళాభద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.

రంజాన్ కానుకను పేద కుటుంబాలకు ఇవ్వాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి

గత ప్రభుత్వం మాదిరిగా కాంగ్రెస్ ప్రభుత్వం రంజాన్ కానుకను పేద కుటుంబాలకు ఇవ్వాలని, రంజాన్ ఇఫ్తార్ విందును ప్రభుత్వం తరపున ఏర్పాటు చేయాలని కలెక్టర్ కార్యాలయంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ఇట్టబోయినగోపాల్, కుశంగల రాజు, తాడం రాజశేఖర్, బర్రె రమేష్,తుమ్మల పాండు, బబ్లు,ఇస్మాయిల్, సైదులు, గడ్డంయాదగిరి పాల్గొన్నారు.

రేపు హుండీ లెక్కింపు

నవతెలంగాణ-బీబీనగర్

మండలంలోని పడమటి సోమవారం గ్రామంలో గల శ్రీ లింగ బసవేశ్వరస్వామి ఆలయ ఉండి లెక్కింపును గురువారం నిర్వహించినట్టు ఆలయ ఈవో నరేందర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 22 నుండి 24 వరకు ఆలయం బ్రహ్మోత్సవాలు నిర్వహించినట్టు తెలిపారు.

గౌస్‌నగర్ గ్రామానికి నీరందించాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

బస్వాపురం ప్రాజెక్టు నుంచి వరంగల్ హైవే వద్ద దీప్తిహోటల్ కటింగ్ చేసి త్వరగా గౌస్‌నగర్ చెరువును నింపాలని కోరుతూ మంగళవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని కాంగ్రెస్ గౌస్‌నగర్ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా గౌస్‌నగర్ మాజీ ఉపసర్పంచ్ పాక వెంకటేష్‌యాదవ్ మాట్లాడుతూ బసవపురం ప్రాజెక్టు నీళ్ళు త్వరగా గౌస్‌నగర్ గ్రామానికి అందించాలని, సాగు, తాగునీటికి ఇబ్బంది కాకుండా చూడాలని కోరారు. చందుపట్ల బ్యాంకు సంబంధించి రైతు రుణమాఫీకి రావాల్సిన డబ్బులు వచ్చేలా చూడాలని కోరారు. గ్రామ సమస్యలపై ఎమ్మెల్యేతో చర్చించారు. గౌస్‌నగర్‌లో గ్రౌండ్ డ్రయినేజీ, పూర్తిస్థాయిలో సీసీరోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు.అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చీరికమల్లారెడ్డి, శ్రీ గోపాలకృష్ణ సంఘం అధ్యక్షులు పాక జహంగీర్ యాదవ్, కాంగ్రెస్ గ్రామ శాఖ ప్రధానకార్యదర్శి పాక మహేష్‌యాదవ్,నాయకులు గడసందుల శ్రీను పాల్గొన్నారు.



డిజిటల్ లావాదేవీలపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-బీబీనగర్

మండలకేంద్రంలోని ఉన్న తెలంగాణ గ్రామీణ బ్యాంకు బీబీనగర్ శాఖ ఆధ్వర్యంలో పడమటి సోమారం గ్రామంలో గ్రామ ప్రజలకు డిజిటల్ లావాదేవీలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా భువనగిరి ప్రాంతీయ కార్యాలయం మేనేజర్ విష్ణువర్ధన్‌నాయక్ ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరగాళ్ళ మోస పూరిత కాల్స్ నుండి ఎలా ఎదుర్కోవాలో తెలియజేశారు. డిజిటల్ సేవలు అనగా ఏటీఎం, మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో బీబీనగర్ బ్రాంచి మేనేజర్ శ్రీ సాయిఆదిత్య, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



రోడ్డు, బ్రిడ్జిల నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలి

- **సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ**

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

కనుముక్కల నుండి వలిగొండ రోడ్డు మార్గంలో కనుముక్కల గ్రామ శివారులో ఆషిగాని కుంట కోతకు గురై, ఇరువైపులా ఉన్న రైతులు అక్రమంగా తవ్విన రోడ్డును వెంటనే పూడ్చి ప్రజల ప్రాణాలను కాపాడాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సీపీఐ(ఎం) పోరుబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని కనుముక్కల గ్రామంలోని సీపీఐ(ఎం) శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో నెలకొన్న సమస్యలను సర్వే చేసి నిరసన తెలిపారు. సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ రోజుకు వందలాదిమంది పోచంపల్లి, కనుముకుల మీదుగా వలిగొండ వరకు వెళ్లే దారి కనుముక్కులలోని ఆషిగాని కుంట వద్ద కొంతమంది తమ స్వార్థం కోసం రోడ్డును ఇరువైపులా తోవ్వడం వల్ల పెద్ద గుంతలు ఏర్పడి ఆ రోడ్డు వెంబడి ప్రయాణిస్తున్న ప్రయాణికులు చాలామంది ప్రాణాలు పోగొట్టుకొని కాళ్ల, చేతులు కూడా ఇరగొట్టుకున్నారని ఆవేదన వెలిబుచ్చారు.ఇప్పటికైనా పాలకులు ఆ రోడ్డు సమస్యను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. కనుముక్కుల నుండి చౌటుప్పల్‌కు వెళ్లే మార్గంలో కూడా బ్రిడ్జి నిర్మాణం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ బిడ్జి నిర్మాణం కోసం గత ప్రభుత్వము శంకుస్థాపన చేసి శిలాఫలకం ఏర్పాటు చేశారు తప్ప బిడ్జి నిర్మాణం చేపట్టలేదన్నారు.గ్రామంలో అనేకమంది రైతులకు రుణమాఫీ కాలేదని, రైతుభరోసా కూడా రాలేదన్నారు. ఇప్పటికైనా వారందరికీ రుణమాఫీ చేసి రైతు భరోసా ఇవ్వాలని కోరారు. గ్రామంలో అనేకమందికి ఇండ్లు, ఇండ్లస్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు రావాల్సి ఉన్నదని వారందరికీ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, పట్టణ కార్యదర్శి దుబ్బకా జగన్, పార్టీ మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, శాఖ కార్యదర్శి జంగయ్య, గ్రామ నాయకులు జంగారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, పాండురంగారెడ్డి, నర్సిరెడ్డి, సాయిరెడ్డి, సూరమ్మ, అమురమ్మ, సుగుణమ్మ, శోభ, జయమ్మ, అలివేల, యాదమ్మ, అమృత తదితరులు పాల్గొన్నారు.



రామన్నపేటలో..



భూదాన్‌పోచంపల్లిలో..

బస్సును పునర్ ప్రారంభించాలి

శేరిగూడెంలో సీపీఐ(ఎం) పోరుబాట

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గసభ్యులు శ్రీనివాసచారి

సంస్థాన్‌నారాయణపురం: మండలకేంద్రం నుండి శేరిగూడెం,చిమిర్యాల గ్రామాల మీదగా చౌటుప్పల్ వరకు గతంలో నడిపిన ఆర్టీసీ బస్సులు పునర్ ప్రారంభించాలని సీపీఐ(ఎం)సీనియర్ నాయకులు సుర్కంటి శ్రీనివాస్‌రెడ్డి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శ్రీనివాసచారి కోరారు.మంగళవారం మండలంలోని షెరి గూడెం గ్రామంలో ఆ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోరుబాట కార్యక్రమంలో వారు మాట్లాడారు.ఈ ప్రాంతానికి సాగునీరు అందించేందుకు నిర్మించనున్న ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి సాగునీరందించాలని కోరారు.డిండి ప్రాజెక్ట్ నీరు ఆలస్యం కావడం వల్లే మూసీజలాల కోసం ఈ ప్రాంత రైతులు మరో ఆలోచన చేస్తున్నారన్నారు.సంవత్సరం లోపల ఏదో ఒక నీరు తీసుకొచ్చి ఈ ప్రాంత చెరువుల నింపాలన్నారు.లేకుంటే ఈ ప్రాంతం ఎడారిగా మారే ప్రమాదం ఉందన్నారు.ఎట్లాంటి సాగునీటి వనరులు లేకపోవడంతో ఇప్పటికే భూగర్భ జలాలు అడుగంటిపోయి రైతులు సాగు చేసిన వరి చేలు పొట్ట దశలో నిట్ట నిలువైన ఎండిపోతున్నాయన్నారు.పోరు బాటలో భాగంగా గొర్రెల మేపుతున్న రాచకొండ రాములకు చెందిన ఎండిపోయిన వరి చేనును పరిశీలించారు.సాగుచేసిన వరి చేలు ఎండిపోయి రైతులు ఆర్థి నష్టాలకు గురవుతున్నారన్నారు.వ్యవసాయ అధికారులు ఎండిపోయిన వరి చేయలను సర్వే చేసి ఎకరాకు రూ.25 వేల చొప్పున నష్టపరిహారం అందజేయాలని ప్రభుత్వానికి నివేదిక అందజేయాలని కోరారు.శేరిగూడెం నుండి నాగం వారి గూడెం మీదగా అల్లం దేవిచెరువు వరకు ఉన్న మట్టి రోడ్డును బీటీరోడ్డుగా నిర్మించాలన్నారు.సేరిగూడెం నుండి మహ్మదాబాద్ వరకు,సేరిగూడెం నుండి గోగులోని భావి మీదగా కొత్తగూడెం అడ్డా రోడ్డు వరకు,సేరిగూడెం నుండి దేశీయ తండా వరకు, ఆంజనేయ స్వామి గుడి నుండి పాత కంకణాలగూడెం వరకు గల రోడ్లను బీటీ రోడ్లుగా నిర్మించాలన్నారు. కంకణాలగూడ,షేర్గడెం గ్రామంలో అండర్పాస్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలన్నారు.మిగిలిపోయిన సీసీ రోడ్లను పూర్తి చేయాలన్నారు.తాగునీటి ఎద్దడిని అరికట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు కడ్తాల భిక్షం,గ్రామ శాఖ కార్యదర్శి గుంటోజు సుదర్శన చారి,నాయకులు తుమ్మల శ్రీనివాసరెడ్డి, దోనూరు నారాయణరెడ్డి, ముడుపు రాఘవరెడ్డి,ఎలిమినేటి బస్వారెడ్డి,సర్కంటి సత్తిరెడ్డి,రాచకొండ రాములు తదితరులు పాల్గొన్నారు.

ఎండిపోయి పంటలకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య

రామన్నపేట: భూగర్భ జలాలు అడుగంటి ఎండిన వరి పంట పొలాల రైతులను ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొమ్మాయిగూడెం సీపీఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఎండిన వరి పంటను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామం చుట్టూ ఫిలాయిపల్లి, ధర్మారెడ్డి పల్లి, కాళేశ్వరం కాలువలు ఉన్నా కుంటలు చెరువులలోకి నీరు రాక భూగర్భ జలాలు అడుగంటి బోర్లు పోయక పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి పంట ఎండిపోవడంతో మానసికంగా ఆవేదన చెందుతున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం ముందుచూపు లేకుండా, అధికార యంత్రాంగం క్షేత్రస్థాయి పర్యటన లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం రైతాంగానికి శాపంగా మారిందన్నారు. యుద్ధ ప్రాతిపదికన అధికారులు పంట నష్టం అంచనా వేసి నివారణ చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 40 వేల రూపాయలు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతాంగంతో కలిపి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి శానగొండ వెంకటేశ్వర్లు, నాయకులు ఎర్ర రవీందర్, పొట్లచెరువు నాగయ్య, ఎర్రకాటమయ్య, సాగర్ల శేఖర్, అంతటి నరసింహ, గుణగంటి మల్లేశం, శనగొండరాము, తిరుపాల మల్లయ్య, జల్లెల మల్లేశం, బాత్కబుగ్గ స్వామి తదితరులు పాల్గొన్నారు.



సంస్థాన్‌నారాయణపురంలో..

యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలు పరిసమాప్తి





- **అష్టోత్తర శతకటాభిషేకంతో ముగిసిన ఉత్సవాలు**

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు 11 రోజులపాటు ఘనంగా జరిగాయి.మంగళవారం అష్టోత్తర శతకటాభిషేకంతో బ్రహ్మోత్సవాలను పరిసమాప్తి చేశారు.అష్టోత్తర శతకటాభిషేకంలో 108 కళాశాలలో ఉంచబడిన జలాల్ని మంత్రనిత్యములై పంచామృత భరితములై ఫలపుష్ప రసాధులతో మిళితమై పంచసూక్తపట్నాలతో మంగళవాయిద్యాల మధ్య అభిషేకం మహోత్సవాన్ని అర్చకులు నిర్వహించారు.ఉత్సవాల్లో భాగంగా సాయంత్రం శృంగారడోలోత్సవం నిర్వహించారు.ఈ ఉత్సవాల్లో కలెక్టర్ ఎం .హనుమంతరావు,ఆలయ అనువంశికధర్మకర్త నర్సింహామూర్తి, ఈఓ భాస్కరరావు, ఇతర అధికారులు,అర్చక బృందం పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ ఫీజులు చెల్లించిన యజమానులకు ప్రొసిడింగ్ పత్రాలు అందజేత

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు మున్సిపాల్ కార్యాలయంలో మంగళవారం ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించిన ప్లాట్ల యజమానులకు ప్రొసిడింగ్ ను మునిపల్ కమిషనర్ బి శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపులు 25శాతం తగ్గింపు అవకాశం కల్పించిందన్నారు.ఈ సదవకాశాన్ని లేఔట్ ఓనర్లు, ప్లాట్ల యజమానులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చివరి తేదీ 31 వరకు ఉన్నదని, దీని ద్వారా ప్లాటును క్రమబద్ధీకరణించబడుతుందని, తద్వారా గృహ నిర్మాణ అనుమతులు, బ్యాంక్ రుణాల సులభంగా పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ బి.జగన్మోహన్, కార్యాలయ సిబ్బంది బాలకుమార్,ప్లాట్ల యజమానులు పాల్గొన్నారు.



మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరు పట్టణానికి చెందిన ఎమ్మె బాలకిషన్ ఇటీవల గుండెపోటు తో మృతి చెందగా,జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల 2001-2002 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు 68 మంది కలిసి రూ.61,600 మంగళవారం మృతుడి కుమార్తె శ్రీవల్లి పేరుపై సుకన్య సమృద్ధి యోజన పథకం కింద అకౌంట్‌లో జమ చేశారు. మృతుడు కుటుంబానికి అండగా ఉంటామని, అధైర్య పడవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ పోస్ట్ మాస్టర్ ముడుపు గోపాల్ రెడ్డి, పూర్వ విద్యార్థులు పంతం కృష్ణ ,ఆలేటి అజయ్ కుమార్,కళ్లెం జితేందర్,ఎండీ హకీమ్,బండ్రు సిద్దులు,గంజి వెంకటేష్,గంజి అశోక్, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంను కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

నూతనంగా ఎమ్మెల్సీగా ఎంపికైన నెల్లికంటి సత్యంను హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ లో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్యయాదవ్ సంతోష దంపతులు స్వాగతం పలికి సన్మానం చేశారు. సీపీఐ నాయకులు, కార్యకర్తలు. నియోజకవర్గం ప్రజల ఆశీర్వాదంతోనే ఈ స్థాయికి రావడం జరిగిందన్నారు.వారి అకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కరెంటోతు శ్రీరామ్,తిరుపారి వెంకన్న, కైలాష్,గోపి,జినుకల లింగస్వామి, రాంసింగ్, అఖిలేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ చేసిన ఎంపీడీఓ

నవతెలంగాణ-రామన్నపేట

అంధత్వ నియంత్రణ కోసం జాతీయఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) కార్యక్రమంలో భాగంగా ఆర్‌బీఎస్‌కే రామన్నపేట టీం ఆధ్వర్యంలో గత నెలలో ప్రభుత్వం భువనగిరి జిల్లా హాస్పిటల్‌లో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు.కాగా మంగళవారం ఎంపీడీవో భూక్యా యాకూబ్‌నాయక్ జనంపల్లి గురుకుల పాఠశాల విద్యార్థులకు కండ్ల అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ సనోబర్‌సయీద, ఫార్మాసిస్టు కల్యాణి, ఏఎన్ఎం శ్వేత,ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ హేమలత పాల్గొన్నారు.



విద్య, యువజన రంగాలకు బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్


బడ్జెట్ సమావేశాల్లో విద్య యువజన రంగాలకు ప్రాధాన్యత కల్పిస్తూ అధిక నిధులు కేటాయించాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు తీగుళ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ శేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మౌలిక సదుపాయాలు లేక రోజురోజుకు ప్రభుత్వ విద్యారంగం బలహీన పడుతుందన్నారు.యువతకు సరైన నైపుణ్యం లేక ఉపాధి అవకాశాలు అందుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. నియోజకవర్గంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటుచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల అధ్యక్షులు బోదాసు నరేశ్, ఎస్ఎఫ్ఐ నాయకులు దోనూరి శ్రావణ్, పోలేపల్లి మల్లేశ్, బాల్యం సాయిచరణ్, కక్కిరేణి సురేశ్ పాల్గొన్నారు.



సామాజిక న్యాయం కాంగ్రెస్‌కే సాధ్యం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

ఎమ్మెల్యే కోటాలోని ఐదు ఎమ్మెల్సీ స్థానలో నాలుగు ఎమ్మెల్సీలు బడుగు బలహీన వర్గాలకు వారికి కేటాయించి కాంగ్రెస్ సామాజిక న్యాయం నిరూపించిందని బీసీ సెల్ మండల అధ్యక్షుడు రత్తపల్లి యాదయ్య అన్నారు.మంగళవారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఎమ్మెల్సీ పదవుల పంపకంలో కాంగ్రెస్ నిజమైన కార్యకర్తలకు గుర్తింపునిచ్చిందన్నారు.రాష్ట్రంలో కులగణన సర్వే చేపట్టడం దానికి అనుగుణంగా బడుగు బలహీనవర్గాలకు పదవులు కట్టబెట్టడం జరిగిందన్నారు. రాబోవు స్థానికఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని పార్టీ కోసం పని చేసిన వ్యక్తులు బడుగు, బలహీన వర్గాల అధిక సంఖ్యలో సీట్ల కేటాయించాలని కోరారు.కాంగ్రెస్ అధిష్టానానికి, రాహుల్‌గాంధీకి,జాతీయ అధ్యక్షుడి మల్లికార్జునఖర్గేకు, సీఎం రేవంత్‌రెడ్డికి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ మాజీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రమేష్,కాంగ్రెస్ నాయకులు ఎండి నహీం షరీఫ్,చిలుకూరి శ్రీనివాస్,సుర్వి ముత్యాలు, ఏర్పుల సుదర్శన్,బద్దుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తా

- **ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి**

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ అభివృద్ధికి కృషిచేస్తానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తెలిపారు.మంగళవారం దేవాలయకమిటీ చైర్మెన్ బొబ్బిళ్ల మురళి ఆధ్వర్యంలో ధర్మకర్తలు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిని కలిసి పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలోనే దేవాలయాన్ని సందర్శించి, అభివృద్ధిని సమీక్షిస్తానని, రానున్న శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని దేవాలయకమిటీకి సూచించారు.ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు గుర్రం వెంకటేశం, కామిశెట్టి చంద్రశేఖర్‌గుప్త, తూర్పాటి నర్సింహా, వర్కాల వెన్నెలరవిగౌడ్ పాల్గొన్నారు.



నిరుపేదలకు ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో సర్వే నెంబర్ 8 ప్రభుత్వ భూమి రెండెకరాల్లో అర్హులైన పేదలకు పేదలకు స్థలం పంపిణీ చేయాలని కోరుతూ మండల కేంద్రంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ముందు సీపీఐ ఆధ్వర్యంలో మహిళలు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు పాల్గొని మాట్లాడుతూ కొలనుపాక గ్రామంలో పేదలకు భూమి ఇవ్వాలని, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు.అనంతరం తహసీల్దార్ అంజిరెడ్డికి నిరుపేదల సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో చెక్క వెంకటేష్, పున్నబోయిన రవి , పోతు ప్రవీణ్, మోతే భవాని, పార్వతి, సంపతి, యాట ఉపేందర్, కావిడి మౌనిక, వలిగొండ నవీన్, కవిత ,యాట అనిత, సంధ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



గొల్ల కురుమలకు బడ్జెట్ కేటాయించాలి

నవతెలంగాణ-భువనగిరి

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరుస్తూ గొల్ల కురుమలకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని శ్రీకృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు పుట్ట వీరేశ్‌యాదవ్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం భువనగిరిలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.గత ప్రభుత్వం గొర్ల యూనిట్కు రూ.1,75,000 అందజేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రెండు లక్షల రూపాయలు కేటాయిస్తారని చెప్పిందన్నారు. ఆ హామీలను వెంటనే అమలు పరచాలని కోరారు. గొర్ల పెంపకంలో ఆధునిక పద్ధతులను పై ప్రభుత్వము గొర్లకాపరులకు శిక్షణ ఇవ్వాలని కోరారు.జిల్లాలో మార్కెట్ సదుపాయం కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన సురేష్‌యాదవ్, శ్రీ కృష్ణ యాదవ సంఘం జిల్లా యువజన అధ్యక్షులు ర్యకాల రమేష్‌యాదవ్, జిల్లా నాయకులు నక్కల చిరంజీవియాదవ్ యువజన విభాగం మండల ప్రధానకార్యదర్శి శ్రీరాం శరత్‌యాదవ్,యాదగిరిగుట్ట యాదవసంఘం మండల నాయకులు చుక్కల రాముయాదవ్ పాల్గొన్నారు.



నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
బుధవారం | మార్చి 12, 2025 | www.navatelangana.com

కస్తాల శ్రావణ్ మరణం బాధాకరం

● మందకృష్ణ మాదిగ



నవతెలంగాణ-హుజూర్‌నగర్

కస్తాల శ్రావణ్ మరణం తీవ్ర బాధాకరమని దురదృష్టకరమని ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో చురుకుగా పనిచేసిన వ్యక్తి శ్రావణ్ కుమార్ అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. మంగళవారం శ్రావణ్ కుమార్ అంత్యక్రియల్లో ఆయన పాల్గొని సంతాపం ప్రకటించారు. కౌన్సిలర్‌గాను మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్‌గాను పనిచేసుకుంటూ పట్టణంలో మంచి పేరు ప్రఖ్యాతలను శ్రావణ సంపాదించుకున్నాడని ఆయన భౌతికంగా లేకపోయినప్పటికీ ఆయన మంచితనం ప్రజలకు ఎల్లప్పుడూ గుర్తుంటుందని అన్నారు. తను పార్టీల నాయకులు ఆయన భౌతికకాయాన్ని పరామర్శించి సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎస్కే సైదా మన్సూర్ అలీ అజీజ్ భాష ఎస్.కె రసూల్, రాజా అలీ జానీ, అక్బర్ భాష ఎస్.కె ఇబ్రహీం టిడిపి పార్టీ నాయకులు ఎస్ కే అలీ తదితరులు పాల్గొన్నారు.

సీఐ చరమంద రాజుకు ఎస్పీ చేతుల మీదుగా రివార్డు

నవతెలంగాణ-హుజూర్‌నగర్



హుజూర్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని హుజూర్‌నగర్, గరిడేపల్లి, నేరేడుచర్ల, మండలాల్లో తాళాలు వేసిన ఇళ్లను టార్గెట్ చేసుకొని జరిగిన వరుస దొంగతనాల కేసుల్లో చాకచక్యంగా దొంగలను పట్టుకున్న కేసులో ఎస్పీ కే నరసింహ చేతుల మీదుగా సిఐ జి.చరమంద రాజు రివార్డ్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి నాగేశ్వరరావు, కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని ధర్నా



నవ తెలంగాణ- క్లాక్ టవర్

ప్రాజెక్టు పరిధిలో స్థానికంగా అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం నల్లగొండ ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ముందు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. అనంతరం సూపర్‌వైజర్ సరస్వతి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ,జిల్లా నాయకులు ఆవుట రవీందర్ మాట్లాడుతూ నల్గొండ అంగన్వాడీ ప్రాజెక్టు పరిధిలో అనేక సమస్యలతో అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రాజెక్ట్ స్థాయిలో ఉండే సమస్యలు పరిష్కరించాలని గతంలో సిడిపిఓ దృష్టికి తీసుకువచ్చిన పరిష్కారం కాకపోవడం, టీచర్స్ కు, హెల్పర్స్ కు రావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం జరుగుతుందని అన్నారు. గ్యాస్ బిల్లులు రావడం లేదని వాటిని వెంటనే సరిచేసి అంగన్వాడి టీచర్స్ కు అందించాలని. అంగన్వాడీ సెంటర్ అద్దెలు రేషియో ప్రకారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో ఆ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె విజయలక్ష్మి ప్రాజెక్టు అధ్యక్షురాలు పి .సరిత, సెక్టర్ అధ్యక్ష కార్యదర్శులు ప్రమీల, మనిరూప రాజేశ్వరి, పాదూరు లక్ష్మి, స్వప్న ,జ్యోతి, కవిత ,భారతి ,తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-2లో వెలిదండ వాసికి 141వ ర్యాంక్

నవ తెలంగాణ-గరిడేపల్లి

మండలంలోని వెలిదండ గ్రామానికి చెందిన అనంతు సుమన్ సోమవారం విడుదల చేసిన గ్రూప్-2 ఫలితాల్లో 141వ ర్యాంకును సాధించారు. మండలంలోని వెలిదండ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన అనంతు సుమన్ 2019లో డీఎస్సీలో ఓపెన్ క్యాటగిరిలో ఎస్ జి టి ఉద్యోగాన్ని పొందారు. ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ ఉన్నత చదువుల కోసం గ్రూప్ 2 పరీక్ష రాయగా ఈ ఘనత సాధించాడు. సుమన్ 141 ర్యాంకును సాధించడం పట్ల వెలిదండ గ్రామానికి చెందిన గ్రామస్తులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, హర్షం వ్యక్తం చేశారు.



బోడంగిపర్తి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి

● సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-చండూరు

మండలంలోని బోడంగిపర్తి గ్రామానికి చిట్యాల నుండి దేవరకొండ వరకు బస్సు సౌకర్యం కల్పించాలని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుబండ శ్రీశైలం కోరారు.మంగళవారం చండూరు మండల పరిధిలోని బోడంగి పర్తి గ్రామంలో పోరుబాట కార్యక్రమంలో భాగంగా ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేవరకొండ నుండి , ఉదయం 5 గంటలకు బయలుదేరి వయా చండూరు మీదుగా బోడంగపర్తి గ్రామానికి ఏడు గంటలకు చేరుకుని చిట్యాలకు పోయే విధంగా మళ్లీ సాయంత్రం చిట్యాల నుండి బయలుదేరి బోడంగి పర్తి గ్రామానికి మూడు గంటలకు చేరుకుని మళ్లీ దేవరకొండ పోయే విధంగా బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు . ఈ గ్రామంలో రేషన్ కార్డుల కోసం 500 పైగా దరఖాస్తు చేసుకున్నారని, ఇందిరమ్మ ఇండ్ల కోసం సుమారు 600 మంది, కొత్త పింఛన్ల కోసం 200 మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలుస్తుందనితెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం తప్ప మిగతావి ఏవి అమలు చేయలేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోసిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, సిపిఎం సీనియర్ నాయకులుచిట్టి మల్ల లింగయ్య,వెంకటేశం,రైతు సంఘం మండల కార్యదర్శిఈరటి వెంకటయ్య, బోడంగిపర్తి గ్రామ శాఖ కార్యదర్శిగౌసియా బేగం, యాదయ్య,నరసింహ, గ్రామ ప్రజలుముత్తయ్య,శంకర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.


సేవా కార్యక్రమాల్లో లయన్స్ క్లబ్ ముందుండాలి

● ఎమ్మెల్యే బీఎల్ఆర్



నవతెలంగాణ-మిర్యాలగూడ

సేవా కార్యక్రమాలలో లయన్స్ క్లబ్ ముందుండాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గ్రంథాలయంలో ఉద్యోగాల కోసం ప్రిపేర్ నిరుద్యోగులకు మధ్యాహ్న సమయంలో అల్పాహారం అందించే కార్యక్రమం చేపట్టారు. మంగళవారం ఈ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఉద్యోగుల కోసం నిత్యం చదువులో సాధన చేస్తున్న నిరుద్యోగులు అందిస్తున్న సేవా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వంద రోజులపాటు మధ్యాహ్నం వేళ అల్పాహారం అందించి నిరుద్యోగులకు ఆసరాగా నిలవాలన్నారు. రైస్ మిల్లర్స్ సహకారంతో రైస్ మిల్లర్ గుడిపాటి శ్రీనివాస్ అనిత దంపతుల వివాహ వార్షికోత్సవం, పాల్వాయి నరసింహారెడ్డి కుమార్తె పుట్టినరోజు సందర్భంగా అల్పాహారం అందించినట్లు రైస్ మిల్లర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు పొదిల శ్రీనివాస్, దేశిడి శేఖర్ రెడ్డి, జానీ, మొయిజ్, క్లబ్ అధ్యక్షులు యనగండ్ల లింగయ్య, ట్రెజరర్ బి యం నాయుడు, ముక్కపాటి వెంకటేశ్వరరావు డాక్టర్ జాడి రాజు, పాశం మాధవరెడ్డి భాస్కర క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ ఏచూరి మురహరి, భాగ్యలక్ష్మి, సింగు రాంబాబు, కోల సైదులు, కర్ర రాంరెడ్డి, క్యామ వెంకటేశ్వర్లు, సామ శ్రీనివాస్, కుటాల రాంబాబు, మిట్టపల్లి విజయభాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



మూసీ ఎడమ కాలువ పరిధిలోని రైతాంగాన్ని ఆదుకోవాలి:సీపీఐ(ఎం)

నవతెలంగాణ- వేములపల్లి

మూసీ ఎడమ కాలువ పరిధిలోని ఆయకట్టు రైతాంగాన్ని ఆదుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పాదూరు శశిధర్ రెడ్డి డిమాండ్ చేశారు.మంగళవారం మండలంలోని ఆమనగల్లు,రావువారిగూడెం, లక్ష్మీదేవిగూడెం గ్రామాలలో ఎండిపోతున్న పంట పొలాలను ఆ పార్టీనాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూసీ ప్రాజెక్టు క్రింద మాడ్గులపల్లి, వేములపల్లి,తిప్పర్తి మండలాల రైతులు ఎకరాకు 30 వేలకు పైగా పెట్టుబడి పెట్టి పంట వేశారన్నారు.ప్రాజెక్టులో నీరు ఉండడం వలన నీరు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంటాయని నమ్మకంతో పంటను వేశారన్నారు.రైతులు అప్పులు తీసుకొచ్చి ఆరుగాలం కష్టపడి పండించిన పంట చివరి దశలో ఎండిపోతున్న కూడా అధికారులు పట్టించుకోకపోవడం చాలా అన్యాయం అన్నారు.ప్రాజెక్టు పైన అజమాయిషీ లేకపోవడం వలన నీళ్ళు ఉన్నా చివరి రైతాంగానికి నీరు అందించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నార న్నారు.ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు స్పందించి నీటిని అందించాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే ఎండిపోయిన పంటలకు ప్రభుత్వం ఎకరానికి కనీసం 20 వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వేములపల్లి మాజీ వైస్ ఎంపీపీ పాదూరు గోవర్ధన,జిల్లా కమిటీ సభ్యులు రొండి శ్రీనివాస్ మండల నాయకులు పతాని శ్రీను,తంగెళ్ళ నాగమణి,అయితగాని విష్ణు,చింతచెర్ల శ్రీను,పిండి వెంకట్ రెడ్డి,సబ్బు రవీందర్ రెడ్డి,అల్లుబెల్లి వెంకట్ రెడ్డి మరియు రైతులు చింతకాయల గంగయ్య,రావు వెంకట్ రెడ్డి,పద్మ తదితరులు పాల్గొన్నారు.

డ్రెయినేజీ ఎత్తు పెంచాలి : సీపీఐ(ఎం)

నవ తెలంగాణ -క్లాక్ టవర్



11వ వార్డు అర్బన్ కాలనీ లో గతంలో నిర్మించిన డ్రెయినేజీ ఎత్తు పెంచి మురికి నీరు పోయే విధంగా చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య కోరారు. మంగళవారం ప్రజా సమస్యలపై ఆ పార్టీ పోరుబాట కార్యక్రమంలో భాగంగా 11వ వార్డు అర్బన్ కాలనీలో డ్రెయినేజీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రావుల సత్యనారాయణ ఇంటి బజారులో పడమర వైపు రోడ్డు లేకపోవడంతో డ్రెయినేజీ నీరు మొత్తం వచ్చి అక్కడ ఆగిపోతున్నాయని అన్నారు. డ్రెయినేజీ నీరు ఎక్కడ పోలేక గుంతల్లో నిలబడి దోమలు పెరిగి ఆ బజారు ప్రజలు తీవ్ర అనారోగ్యాల పాలవుతున్నారని అన్నారు. వెంటనే డ్రెయినేజీ ఎత్తు పెంచి రావుల సత్యనారాయణ ఇంటి నుండి తూర్పు వైపుకు మురికి నీరు ప్రవహించే విధంగా డ్రెయినేజీ నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ఇంకా అనేక చోట్ల సీసీ రోడ్డు నిర్మాణం చేసి డ్రెయినేజీ నిర్మించకుండా వదిలివేయడంతో ఇండ్లలో ఉన్న డ్రెయినేజీ నీరు రోడ్డు మీద ప్రవహించి రోడ్డు డ్యామేజీ కావడంతో పాటు దోమలు విపరీతంగా పెరుగుతున్నాయని దానితో ప్రజలు తీవ్ర అనారోగ్యాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కమిటీ సభ్యులు కుంభం కృష్ణారెడ్డి దండెంపల్లి సరోజ, శాఖ సభ్యులు దండెంపల్లి యాదయ్య, సలివోజు విష్ణుమూర్తి, సర్దార్ అలీ, రావుల సత్యనారాయణ పాల్గొన్నారు.

గుట్టలో కలకలం

● నవజాత శిశువు మృతదేహం లభ్యం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



యాదగిరిగుట్ట పట్టణంలో నవజాత శిశువు మృతదేహం లభ్యం కావడంతో కలకలం రేగింది.స్థానికులు తెలిపి వివరాల ప్రకారం.. పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల వద్ద బొడ్డు తెగని పసిపాప పడి ఉన్నట్లు గుర్తించారు.వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు సంఘటనస్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.బొడ్డు కూడా తెగ కుండా ఉండడంతో అప్పుడే పుట్టిన పసిబిడ్డను వదిలేసినట్లు భావిస్తున్నారు. స్థానిక ఆరోగ్య కేంద్రం ఘటన స్థలానికి కూతవేటు దూరంలోనే ఉండడంతో డాక్టర్లు కూడా ఈ విషయం గోప్యంగా ఉంచుతున్నారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఈ విషయంపై స్థానిక పీహెచ్‌సీ డాక్టర్‌ను సంప్రదించగా తమకు ఘటనతో సంబంధం లేదన్నారు.సీఐ రమేష్ మాట్లాడుతూ ఘటనపై విచారణ జరుపుతున్నామని,పీహెచ్‌సీలో కూడా అంతర్గత విచారణ చేపడుతున్నామన్నారు.త్వరలోనే నిందితులను గుర్తించి కఠినచర్యలు తీసుకుంటామన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలు ఎండ కట్టాలి



● సీపీఐ(ఎం)నాయకులు సుర్కంటి శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

పాలకులు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను పాటల ద్వారానే ఎండగట్టాలని సీపీఐ(ఎం)సీనియర్ నాయకులు సర్కంటి శ్రీనివాస్‌రెడ్డి సూచించారు.మంగళవారం ప్రజానాట్యమండలి ప్రజా చైతన్య కళాయాత్ర అల్లందేవిచెరువు, నాగంవారిగూడెం, నారాయణపురం,శేరిగూడెం,చిమిర్యాల గ్రామాల్లో కళా ప్రదర్శనలు నిర్వహించింది.నారాయణపురంలో నిర్వహించిన సమావేశంలో సుర్కంటి శ్రీనివాస్‌రెడ్డి, దోనూరు నర్సిరెడ్డి,గుంటోజు శ్రీనివాసచారి, దోడయాదిరెడ్డి,అవ్వారి గోవర్ధన్,పీఎస్ఎం జిల్లా అధ్యక్ష కార్యదర్శులుమ్ముత్యాలు,శివ మాట్లాడారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండబెట్టడం కోసమే ఈ కళాయాత్ర జరుగుతుందన్నారు.పెట్టుబడిదారులు డబ్బుల సంచులతో గ్రామాలలోకి వచ్చి ప్రజలను మభ్యపెట్టి పదవులను కొనుగోలు చేస్తున్నారని విమర్శించారు.అనేక మోస పూరితమైన వాగ్దానాలు చేసి ఎన్నికల తర్వాత ఇచ్చిన హామీలను విస్మరిస్తుందన్నారు.పేద మధ్యతరగతి నిరుద్యోగ యువతీ యువకులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా పెట్టుబడుదారులకు అనుకూలంగా బడ్జెట్టు కేటాయిస్తూ పరిపాలనను కొనసాగిస్తున్నారన్నారు.ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలకు గుణపాఠం చెప్పడం కోసం ఈ ప్రజా చైతన్య కళాయాత్ర ఉపయోగపడాలన్నారు.ప్రజల కోసం పని చేసేవారిని ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కష్టాలభిక్షం, గుంటోజుసుదర్శన్‌చారి, బొడ్డుపల్లిలాలయ్య, బద్దులవెంకటేశం, కళాకారులు శ్రీకృష్ణ, భిక్షపతి, నరేష్, మధు, సంపత్, చాముండేశ్వరి, నర్సమ్మ, మానస, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుండాలి

● అదనపు కలెక్టర్ గంగాధర్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని స్థానికసంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ అన్నారు.మంగళవారం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా సమాఖ్య కార్యాలయం నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం జిల్లా స్థాయి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికసంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళా సంఘాల ద్వారా సాధించిన ప్రగతి, బ్యాంక్ స్త్రీనిధి ద్వారా తీసుకున్న లోను తిరిగి చెల్లించుట, మొదలగు అంశాలలో యాదాద్రి జిల్లా ముందంజలో ఉందన్నారు. మహిళలు ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని, పురుషులతో పాటు స్త్రీలు కూడా అన్ని రంగాలలో ముందుంటారన్నారు.ఈ కార్యక్రమములో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి , జిల్లా ముఖ్య కార్య నిర్వహణ అధికారి శోభారాణి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు రేణుక, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్ , జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లు, అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్లు, స్త్రీనిధి సిబ్బంది, జిల్లాలోని మండల సమాఖ్య అధ్యక్షులు, కార్యదర్శులు కోశాధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులు మంచిమార్కులతో ఉత్తీర్ణత సాధించాలి



నవతెలంగాణ-వలిగొండరూరల్

10వ తరగతి రాబోయే వార్షిక పరీక్షలకు ఇష్టంతో చదివి మంచిమార్కులతో ఉత్తీర్ణత సాధించాలని జిల్లా విద్యాధికారి సత్యనారాయణ అన్నారు. మంగళవారం మండలంలోని టేకులసోమారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి ప్రత్యేక క్లాసులను పరిశీలించి ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ వార్షిక పరీక్షల సమయంలో భయాందోళనకు గురి కావద్దని, ఇష్టపడి చదివి అధిక మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు సాధించాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం మండలంలోని కరర్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నాణ్యమైన పౌష్టికార ఆహారాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు. 10 వ తగరగతి ప్రత్యేక తరగతుల గురించి ఉపాధ్యాయులతో చర్చించి విద్యార్థులు మంచి ఉతీర్ణత సాధించే విదంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ సుంకోజు భాస్కర్, ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, ఉపాధ్యాయులు రమాదేవి, ఆనంద్, వెంకటేశం, వీరాస్వామి, ప్రభాకర్, శ్రీదేవి, మంజుల, శ్రావణ్, చండిదాస్, వాసంతి, సునీత తదితరులు పాల్గొన్నారు.

బాలికల రక్షణకు జాగ్రత్తలు తీసుకోవాలి

నవతెలంగాణ-చివ్వెంల



బాలికలను చదివించి వారి రక్షణ కోసం మరింత జాగ్రత్త వహించాలని మహిళా సాధికారత జిల్లా కోఆర్డినేటర్ చైతన్య అన్నారు. మంగళవారం మండలంలోని వట్టిఖమ్మంపహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచావో భేటీ పడావో అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పిల్లలపై సోషల్ మీడియా వలన జరిగి నష్టాలు గురించి, చదువుకోవడం వలన కలిగే ప్రయోజనం,సేఫ్ టచ్ అన్ సేఫ్ టచ్ గురించి సోదాహరణంగా వివరించారు. టోల్ ఫ్రీ చైల్డ్ లైన్ నెంబర్ 1098 ద్వారా 18 సంవత్సరాల లోపు పిల్లలని పనిలో పెట్టుకోవడం,అక్రమ రవాణా, చైల్డ్ మ్యారేజ్, సఖి సెంటర్ ద్వారా 181తో మహిళలకు కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. 5 రకాలసర్వీస్ గురించి, 104567 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వయో వృద్ధులు కు కలిగే ప్రయోజనంతో పాటు వివిధ రకాల యాక్ట్ ల గురించి తెలియజేశారు. మహిళా సాధికరిత కేంద్రం భేటీ బచావో బాలికను రక్షిద్దాం-భేటీ పడవో బాలికలను చదివిద్దాం వాటితో పాటు మహిళా సమస్య మీద మహిళకు వివిధ రకాల కేంద్ర ప్రభుత్వం ద్వారా లభించు ఫైనాన్సియల్ స్కీం గురించి వివరించారు. ఈ సందర్భంగా 9, 10 వ తరగతి బాలికల భేటీ బచావో భేటీ పడవో లోగో కలిగిన ఫ్లాంక్స్ (స్టడీ పాడ్స్) పాటు 9 వ తరగతి బాలికల శానిటరీ పాడ్స్ అందించారు. ఈ కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ రేవతి, వినోద్ అసిస్టెంట్ అకౌంటెంట్ క్రాంతి కుమార్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

26 వరకు సీపీఐ(ఎం) పోరుబాట

నవతెలంగాణ-కోదాడ టౌన్

పాలకవర్గాలు తన ఎన్నికల వాగ్దానంలో ప్రజలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మార్చి 10 నుండి 26 వరకు జరుగు పోరుబాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పార్టీ అనంతగిరి మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక అనంతగిరి మండలంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలన పేరుతో ప్రచార ఆర్భాటమే తప్ప ప్రజలకు ఒరిగింది ఏమి లేదన్నారు. మార్చి 10 నుండి 15వ తేదీ వరకు గ్రామాల్లో పట్టణాలలో సర్వేలు నిర్వహిస్తామని, స్థానికంగా పంచాయతీ కార్యదర్శులకు మున్సిపల్ కమిషనర్లకు వ్యక్తిగత సామూహిక సమస్యలపై మెమోరండల్ అందజేస్తామన్నారు. 17, 18 తేదీల్లో అన్ని తహసీల్దార్ కార్యాలయాల ముందు నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు వారు తెలిపారు. అంతిమంగా మార్చి 26వ తేదీన వేలాది మందిచే సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముట్టడి చేస్తున్నట్లు రాములు తెలిపారు. ఈ పోరుబాటలో ప్రజలు వేలాదిగా పాల్గొని తమ సమస్యల సాధన కోసం ముందుకు రావాలని పిలుపు నిచ్చారు . ఈ యొక్క సమావేశంలో జుట్టు కొండ వీరయ్య గోపతి బిక్షమయ్య గోపతి గోపయ్య షేక్ కబీర్దాస్ వెలిశాల ప్రకాశం నాయకులు మేదర పాల్గొన్నారు.

ఎండిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

నవతెలంగాణ-కోదాడ టౌన్

నడిగూడెం మండలం కరివిరాల గ్రామంలో ఎండిపోయిన వరి పంటల పొలాలను ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) పోరు బాటలో భాగంగా పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, పరిశీలించి మాట్లాడారు. ఎండిపోయిన వరి పొలానికి ఎకరానికి రూ.30 వేలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు ఎస్కే మస్తాన్, శాఖకార్యదర్శి కేశగాని భద్రయ్యతో కలిసి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ ఎల్ 35 లిఫ్ట్ ద్వారా సాగునీరు రాకపోవడంతో పంటలు ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హత కలిగిన లిఫ్ట్ ఆపరేటర్లను అర్హత లేని వారిని లస్కర్లుగా పాతవారిని కొనసాగించాలని జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు రామచంద్రారెడ్డి, గని, నరేష్, వీరబాబు, చంద్రం,రఫీ, వ్యవసాయ కార్మికులు ఎంకమ్మ, రాంబాయి,నాగమ్మ,పున్నమ్మ, లచ్చమ్మ,సక్కుబాయి, బొందమ్మ, బేగం తదితరులు పాల్గొన్నారు

హరితదళం డైరీ ఆవిష్కరణ

నవ తెలంగాణ-కోదాడ టౌన్

పీఎం శ్రీ బాయ్స్ హైస్కూల్ కోదాడలో మంగళవారం తెలంగాణ జాతీయ హరిత దళం సారథ్యంలో సబ్బు తయారు చేయడం, చేతులు పరిశుభ్రత, అంట్లు ను తోమే లిక్విడ్ తయారీ పట్ల అవగాహన ప్రత్యక్ష శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జాతీయ హరిత దళం శిక్షకులు ఎం. కార్తీక్ ప్రత్యక్షంగా విద్యార్థులకు సబ్బు తయారు చేసే పదార్థాలు తయారీ విధానాన్ని వివరించటం, తయారుచేసి చూపించడం జరిగింది. కోదాడ మండల విద్యాధికారి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి సలీం షరీఫ్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడినారు. అనంతరం సూర్యాపేట జిల్లా స్థాయిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల సైన్స్ టీచర్లు జిల్లా సైన్స్ అధికారి ఎల్. దేవరాజు జాతీయ హరిత దళం సమాచార డైరీ ని ఆవిష్కరించారు. హాజరైన 150 మంది విద్యార్థులకు టీ షర్టులు, క్యాపు ల ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ హరిత దళం రాష్ట్ర ప్రాజెక్టు ఆఫీసర్ ఎం. రాజశేఖర్. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు వి. మీనాక్షి పాల్గొన్నారు.

డీపీఓను కలిసిన జిల్లా కారోబార్ బిల్ కలెక్టర్లు

నవ తెలంగాణ-గరిడేపల్లి

జిల్లా పంచాయతీ అధికారి యాదగిరిని సోమవారం జిల్లా కారోబార్ బిల్ కలెక్టర్లు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. డిపిఓను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసినట్లు కారోబార్ బిల్ కలెక్టర్ల సంఘం తెలిపింది. కార్యక్రమంలో కారోబార్ బిల్ కలెక్టర్ల సంఘం జిల్లా అధ్యక్షులు తన్నీరు వెంకన్న, గరిడేపల్లి మండల అధ్యక్షులు కొండ సైదులు గౌడ్, గోపగాని సత్యం, బాధే గోపాలకృష్ణ, రావుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

'అంబేద్కర్ అందరివాడు'

నవతెలంగాణ-గరిడేపల్లి

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కొందరివాడు కాదని అందరివాడని తెలంగాణ బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనంజయ నాయుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాపోలు నవీన్ అన్నారు. మండలంలోని పొనుగోడు గ్రామంలో అంబేద్కర్ దీక్ష మాల ధరించిన నందిపాటి నరహరి నీ గ్రామంలోని యువకుల ఆధ్వర్యంలో ఘనంగా సోమవారం సన్మానించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దీక్ష మాల ధరించటం గొప్ప వరమన్నారు. ప్రతి మనిషికి కుల, మత, ధనిక, పేద, లింగ బేధం లేకుండా సమాన హక్కులు ఉండాలని పోరాడి ఆ హక్కులను సాధించడంలో రాజ్యాంగం రచన ద్వారా అంబేద్కర్ సఫలీకృతులయ్యారని పేర్కొన్నారు. తెలంగాణ మాదిగ జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్ సైదులు, పూలే అంబేద్కర్ ఆశయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమంలో మాదిని రామ్మూర్తి, మెడిసిన మెట్ల కేశవ్, రామ్ మధు, కుర్రి శివ, నందిపాటి రమేష్, సతీష్, నవీన్, నాగరాజు, పల్లి, గౌస్, రాజేష్, బిక్షం, వీరబాబు, ఘని, వాసు, రవి, ఏసు, లింగస్వామి, శ్రవణ్, నరేష్, సందీప్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
బుధవారం | మార్చి 12, 2025 | www.navatelangana.com

గుట్ట దేవస్థానానికి ప్రతిష్టాత్మక గుర్తింపు

- ప్రసాదంలో నాణ్యత గాను ఐఎస్ఓ 2200:2018అవార్డు ప్రదానం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం భక్తులకు అందించే ప్రసాదం పంపిణీలో నాణ్యత పరిరక్షణను గుర్తించి ఐఎస్ఓ 22000: 2018 సర్టిఫికేషన్ అవార్డును అందజేసింది. దేవునికి నైవేద్యంగా సమర్పించిన భోజనం భక్తులకు ప్రసాదంగా అందించబడుతుంది. ఇది దైవఅనుగ్రహాన్ని సూచిస్తూ భక్తుల ఆధ్యాత్మిక అనుభూతిని మరింత పెంచుతుందనే లక్ష్యానికి అనుగుణంగా హెచ్‌వైఎం ఇంటర్నేషనల్ సర్టిఫికెట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ జీఎం శివయ్య ద్వారా ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్, ఈవో భాన్కర రావు, ధర్మకర్త నరసింహమూర్తి అందుకున్నారు .ఈ సందర్భంగా శైలజ రామయ్యర్ మాట్లాడుతూ గుట్ట దేవస్థానం ప్రసాదం తయారీ పంపిణీలో పాటించే అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలను గుర్తించడం మాత్రమే కాకుండా భక్తులకు పవిత్రమైన ప్రసాదాన్ని భద్రంగా పరిశుభ్రంగా అందించడానికి ఈ గుర్తింపు మరింత దోహదపడుతుందని తెలియజేశారు.



ఆలేరులో ఎండిన వరిచేలు

- దిక్కుతోచని స్థితిలో రైతులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామ పరిధి శివలాల్‌తండాలో వరి సాగు 10 ఎకరాల పైచిలుకు, కొలను పాక గ్రామంలో కొంతమంది రైతుల వరిచేలు నీరు అందక,భూగర్భ జలాల అడుగంటి,ఆలేరు పట్టణంలో లో ట్రాన్స్ఫార్మర్లు దొంగలించబడడంతో, పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లకు రైతుల కనెక్షన్లు కలపడంతో అదనపు లోడు పడి, వంతుల వారిగా వరస తడులతో పంటచేలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆలేరు మండలం శివలాల్‌తండాలో అక్కడ పరిస్థితి చూస్తే రైతు చావలేక, బతుకుతున్న పరిస్థితి.లక్షల రూపాయలు వెచ్చించి వరి సాగు చేస్తే నీటిఎద్దడి తలెత్తిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. శివలాల్ తండాలోని రైతుల పరిస్థితి దారుణంగా ఉంది.ఒక్కో రైతు 4 ఎకరాలు, ఐదెకరాలు, ఆరెకరాల్లో వరి సాగు చేశారు. పెట్టిన సాగులో ఎకరా నుండి రెండు ఎకరాల వరకే మాత్రమే చేతికందే పరిస్థితి కనబడుతుంది.పెట్టిన పెట్టుబడి తిరిగి వస్తుందో లేదో తెలియని పరిస్థితిలో ఆడి రైతులు ఉన్నారు. మహిళా రైతులు అన్నమొ రామచంద్రా అని చెప్పి ఏడుస్తున్న పరిస్థితి ఉంది. గతంలో లాగా కాలేశ్వరం నీళ్లు వస్తయని చెప్పి ఆశతో లక్షల రూపాయలు వెచ్చించి బ్యాంకులలో అప్పులు చేసి వరి సాగు చేస్తే నీళ్లు లేక పంట ఎండిపోతుందని, పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని మహిళా రైతులు పద్మమ్మ, మీనమ్మ, బాలమ్మ



రోధిస్తున్నారన్నారు.కేసీఆర్ ప్రభుత్వంలో కాలేశ్వరం నీళు ౹, పక్కపంటి దేవాదుల నీళ్లు , కాలువల ద్వారా శివలాల్ తండా పరిసర గ్రామాలకు రైతులకు అందేవన్నారు.10 సంవత్సరాలు ఎన్నడూ కూడా ఇబ్బంది రాలేదని , బోర్లు ఎండిపోలేదని ,చక్కగా పంటలు పండించుకున్నామంటూ రైతులు వాపోతున్నారు. దీనికి తోడు కరెంట్ కష్టాలు మొదలయ్యాయని చెబుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో కరెంటు కూడా బాగుండే, మంచి ఓల్టేజీతో 24 గంటలు కేసీఆర్ కరెంటు ఇచ్చిండు, ఇప్పుడు ఏం దరిద్రం దాపరిచిందో గాని ఈ కొత్త ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మరి మాకు నీళ్లు లేవు, సరైన వోల్టేజ్ తో కరెంటు కూడా వస్తలేదని రైతుల ఆవేదనను వెలగెక్కారు.

ఇక్కడ రైతుల పరిస్థితి చూస్తే మాకు కూడా, మా నాయకులందరూ కూడా ఏడుపు వస్తుంది.ఈ చేతగాని ప్రభుత్వం కేసీఆర్ మీద కోపం తో, ఇక్కడి రైతులకు నీళు ఇవ్వకుండా కక్ష కట్టారన్నారు.కేసీఆర్ ఆనవాళ్ళు చెరిపేస్తారట, కాలేశ్వరం నీళ్ల వదలకుండా ఇక్కడ పంటలన్ని ఎండబెడుతున్నారని పేర్కొన్నారు. మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి,పభుత్వ విప్ బీర్ల ఐలయ్య,భువనగిరి ఎంపీ చామలకిరణ్‌కుమార్‌రెడ్డి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. వరి పంట ఎండిపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే,ఎకరాకు రూ.25 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

రైతుల పట్ల నిర్లక్ష్య వైఖరి కారణంగానే ఎండిన వరిచేలు
డీసీసీబీ మాజీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి



ఆలేరు, యాదగిరిగుట్ట, గుండాల మండలలోని గ్రామాలలో రైతుల పట్ల నిర్లక్ష్యం కారణంగానే పంట చేలు ఎండిపోయాయి. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు భూదందాలపై ఉన్న శ్రద్ధ రైతుల పట్ల లేదు.కేసీఆర్ నిర్మించిన కాలేశ్వరం ప్రాజెక్టు నుండి గతంలో ఈ ప్రాంతం సస్యశ్యామలంగా పంటలు పండాయి.కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఆలేరు మండలంలోని శ్రీనివాసపురం, కందిగడ్డతండాలలో సాగు, తాగునీటి సమస్య నెలకొంది. గ్రామాలలో ఎండిన పంట చేలను బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పరిశీలించాం. రైతులను చూస్తే మాకే దుఃఖం వస్తుంది. వెంటనే రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి. ఎకరానికి రూ.25 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలి.



ఎల్ఆర్ఎస్ ఫీజు లేకుండా రిజిస్ట్రేషన్ చేయాలని ధర్నా

నవతెలంగాణ-చౌటుప్పల్

2022 సంవత్సరం కంటే ముందు జరిగిన డాక్యుమెంట్లను యథావిధిగా ఎలాంటి ఎల్ఆర్ఎస్ ఫీజు లేకుండా రిజిస్ట్రేషన్ చేయాలని కోరుతూ చౌటుప్పల్ రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంఘం అధ్యక్షులు పేరేపల్లి స్వామిగౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణకేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ముందు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామిగౌడ్ మాట్లాడుతూ ప్రస్తుతం 2022 సంవత్సరం తర్వాత జరిగిన లే అవుట్లలోని ప్లాట్లకు మార్చి 31వ తేదీ కాకుండా డిసెంబర్ 31 వరకు పొడిగించాలని కోరారు. 2022 సంవత్సరం కంటే ముందు జరిగిన డాక్యుమెంట్లను రిజిస్ట్రేషన్ చేయాలని కోరుతూ సబ్ రిజిస్ట్రార్‌కు వినతిపత్రం అందజేశారు. ప్లాట్ల కొనుగోలుదారులు, అమ్మకందారులకు అవగాహనా సదస్సు నిర్వహించాలని విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంఘం ప్రధానకార్యదర్శి కేతరాజు శేఖర్, సోమయ్య, ఎమ్‌డి.చాంద్‌పాషా, రషీద్, కొయ్యడ గాలయ్య, దంటిక అంజయ్య, అనంతుల నర్సింహా, యాదయ్య, అంజయ్య, గణేశ్, సుధాకర్, అయితగోని వెంకటేశ్, కానుగు శేఖర్, శ్రావణ్, లింగస్వామి, రొండి నర్సింహా, దుబాయ్ శ్రీను, కొండూరు శ్రీను, కటికం అంజయ్య, దయాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

పేదలందరికీ ఇండ్ల నిర్మాణానికి రూ.15లక్షలివ్వాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

రెక్కలే ఆస్తిగా ఉండి కాయ కష్టం చేసి ఉండడానికి ఇండ్లు లేని .పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి 15 లక్షల రూపాయలు ఇవ్వాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని ఆపార్టీ కార్యాలయంలో పట్టణ నాయకులు కోడే బాలనరసింహ అధ్యక్షతన పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేకమంది పేదలు, అభాగ్యులు దున్నుకోవడానికి సెంటు భూమి లేక నిలువ నీడ కోసం ఇంటి స్థలం లేక, ఇండ్లు లేక ఎంత కాలం ఈ కష్టాలతో కాలం గడపాలని ప్రశ్నించారు. పాలకులు మారినా పేదల బతుకులు మాత్రం మారే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.70 ఏండ్ల భారతావనితో ఇదిగో ఇండ్లు..అదిగో ఇండ్లు అని చెప్పారు తప్ప ఇచ్చినోడు మాత్రం ఒక్కడు లేడన్నారు. ఓట్ల కోసం మాయమాటలు చెప్పుడు తప్ప అమలు చేసే పరిస్థితి లేదన్నారు.అనేకమంది



పోచంపల్లి పట్టణంలో ఇండ్లు లేక ఇంటి అద్దెలు చెల్లించక నరకయాతన పడుతున్నారని, ఇప్పటికైనా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పోచంపల్లి పట్టణంలో ఇండ్లు లేని పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చి, ఇంటి నిర్మాణానికి 15 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రానున్న కాలంలో ఇండ్ల స్థలాల సమస్య పరిష్కారం కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తామని తెలియజేశారు. ఇంకా ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, పట్టణ కమిటీ సభ్యులు వడ్డేపల్లి యాదగిరి, పొన్నముని కృష్ణ, గూడూరు రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెలిమినేడు పాఠశాలలో డీఈఓ తనిఖీ

నవతెలంగాణ-చిట్యాల



మండలంలోని వెలిమినేడు గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను మంగళవారం జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక పాఠశాల సందర్శించి 5వ తరగతి విద్యార్థులచే ఆంగ్ల పాఠాలను చదివించారు. ఒకటి ,రెండు తరగతుల విద్యార్థుల చేత గణిత సామర్థ్యంను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థుల పట్ల వ్యక్తిగతంగా శ్రద్ధ చూపి మెరుగైన విద్యను అందించాలని సూచించారు అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి 10వ తరగతి విద్యార్థులను గణితంలో ప్రశ్నలు అడిగి విద్యార్థులు చెప్పిన సమాధానాలతో సంతృప్తి చెందారు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు కంప్యూటర్ ల్యాబ్ ను సందర్శించి సంతృప్తి చెందారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యానాల నర్సిరెడ్డి, ఆర్ శ్రీనివాస్, ఉపాధ్యాయినీ ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బోరు బావిలో మోటార్ బిగించాలి

నవతెలంగాణ-చిట్యాల

మున్సిపాలిటీలోని 12వ వార్డులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెనుక గల బోరుబావిలో మోటారు బిగించి కాలనీ ప్రజలకు నీటి సమస్యను పరిష్కరించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య అధికారులను కోరారు. మంగళవారం 12వ వార్డులో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మురికికాలువ నిర్మాణం లేకపోవడం వల్ల వీధుల గుండా నీరు ప్రవహిస్తూ ప్రజలకు ఇబ్బందికరంగా మారిందన్నారు. కాలువ నిర్మాణాన్ని వెంటనే చేపట్టి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, పట్టణ కార్యదర్శి బొబ్బిలి సుధాకర్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు ఐతరాజుయాదయ్య, జిట్టా స్వామి, అక్కనపెల్లి నాగయ్య, రవి, సత్తయ్య, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.



చిట్యాలలో..

ఎస్ఎల్బీసీ కాలువ ఉన్నా సాగు, తాగునీటికి ఇబ్బందే

నకిరేకల్ :మండలంలోని ఒగోడు గ్రామానికి ఎస్ఎల్బీసీ కాలువ ఉన్నా కూడా సాగు తాగునీటికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని, గ్రామంలో ఉన్న చెవుల వాని కుంటను రిజర్వాయర్ గా మార్చితే భూగర్భ జలాలు పెరుగుతాయని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ కోరారు. మంగళవారం మండలంలోని ఒగోడు గ్రామంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై ప్రజా పోరుబాట సర్వే నిర్వహించారు. ఎస్ఎల్బీసీ కాలువ 135 కిలోమీటర్ల పరిధిలో ఉండటం, చివరగా మూసి ప్రాజెక్టు ఉండటం వల్ల అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఈ కాలువలకు చెరుకుపల్లి, ఇతర ప్రాంతాల వద్ద డిస్ట్రిబ్యూటర్ కాలువలు ఉన్న వాటికి ఎలాంటి షట్టర్లు బిగించకపోవడంతో చివరి ఆయకట్టుకు నీరందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.మూసి ప్రాజెక్టు నుండి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న చెవుల వానికుంటకు లిఫ్ట్ ద్వారా నీటిని తరలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు శాఖ కార్యదర్శి అక్కెనపల్లి సైదులు, పిఎన్ఎం జిల్లా బాధ్యుడు చిట్టి పాక విజయేందర్, శాఖ సభ్యులు పల్లెబోయిన రాములమ్మ, ఇందిర, అక్కినేపల్లి ఉపేందర్, అక్కినపల్లి వెంకటయ్య, చిట్టిపాక సైదులు, కట్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్‌లో..

తడకమళ్ల గ్రామం లో ప్రభుత్వ భవనాలను వెంటనే పూర్తిచేయ్యాలి

మిర్యాలగూడ:మిర్యాలగూడ మండలం తడకమళ్ల గ్రామం లో అసంపూర్తిగా ఉన్న ఎస్సీ కమ్యూనిటీ హాల్, గ్రామ పంచాయతీ భవనం, హెల్త్ సెంటర్ భవనాలను వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తేవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రవినాయక్ డిమాండ్ చేశారు. ప్రజాపోరు లో భాగంగా తడకమళ్ల గ్రామం లో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలు అధ్యయనం తో పాటు అసంపూర్ణంగా ఉన్న భవనాలను సర్వే బృందం పరిశలించింది. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ భవనాలను స్లాబ్ వరకే నిర్మించి వదిలివేశారన్నారు. తక్షణమే అధికారులు గ్రామం లో పర్యటించి భవనాల నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు జిల్లా నగేష్, చినగాని సైదమ్మ, మాజీ సర్పంచ్ వెంకటయ్య, శాఖ కార్యదర్శిలు పంగా అశోక్, జిల్లోజు శీను, లపంగి వెంకటయ్య, సైదులు, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడలో..

'చదువుతో పాటూ వివిధ రంగాల్లో ప్రావీణ్యం అవసరం'

నవతెలంగాణ-పెనపహాడ్

విద్యార్థులకు చదువుతో పాటూ వివిధ రంగాల్లో ప్రావీణ్యం అవసరమని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హెూల్డర్, విభిన్న పాత్రాభినయ కళాకారులు, 400 పాత్రల నటులు, రచయిత, సమాజ సేవకులు, పర్యావరణవేత్త డా.పెండెం కృష్ణ కుమార్ అన్నారు. మంగళవారం లింగాలలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు విచ్చేసి అవసరమైన జాతీయ నాయకుల చిత్రపటాలు, తదితర వస్తువులను అందచేశారు. ఈ సందర్భంగా కృష్ణ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు నూతన విధానాలకు తగ్గట్టుగా నైపుణ్యతను అలవర్చుకోవాలని మంచి జ్ఞానాన్ని సంపాదించి దేశభక్తిని పెంచుకొని భవిష్యత్తులో గ్రామానికి, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తేవాలని అన్నారు. అనంతరం హెడ్మాస్టర్ జమాల్ షరీఫ్ మాట్లాడారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యాపక బృందం షేక్ కాసిం, రవిబాబు, కందుకూరి శివశంకర్, షేక్ మంజూర్ పాల్గొన్నారు.

నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వేంకటేశ్వర్లు

నవతెలంగాణ-పెన్‌పహాడ్



ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల శ్రీరామ్ సాగర్ ఆయకట్టు కింద ఉన్న పెన్‌పహాడ్, మునగాల, చివ్వెంల మండలాల పరిధిలోని గ్రామాల రైతులు తీవ్రంగా నష్ట పోయారని వారిని ప్రభుత్వమే ఆదుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వేంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం పెన్ పహాడ్ దర్మాపురం గ్రామ రెవిన్యూ పరిధిలోని తుల్జారావ్ పేట్ గ్రామానికి చెందిన ఎండి పోయిన వరి పొలాలను బాధిత రైతులతో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా నెమ్మాది మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ముందుచూపు లేకపోవడంతో శ్రీరామ్ సాగర్ ఆయకట్టు కింద రైతాంగం తీవ్రంగా నష్ట పోయారన్నారు. వారబంది ప్రకారమే నీటిని విడుదల చేస్తామని జనవరిలో ప్రకటించిన శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు అధికారులు ప్రకటించినప్పటికీ దానికి విరుద్ధంగా నీటిని విడుదల చేయడం అన్యాయమన్నారు. ఎండి పోయిన ప్రతీ ఎకరానికి రూ.30 వేలు ఇవ్వాలని, రెవిన్యూ వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో సర్వే చేసి రైతులను ఆదుకోవాలని, వేసవి తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రతి గ్రామంలో పశువులకు నీటి తొట్లులని ఏర్పాటు చేసి నీటితో నింపాలని, ప్రతీ గ్రామం మంచి నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని నెమ్మాది కోరారు... ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు విరాబోయిన రవి, మండల కమిటి సభ్యులు నెమ్మాది లక్ష్మి, బాణోత్ వీర్యా నాయక్ మంచికంటి వెంకన్న, జానికి రాములు, బద్రు, జానయ్య, నెమ్మాది హుస్సేన్ , వల్లదాసు రాములు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ ఫలాలు ప్రతి గడపకూ చేరాలి

- ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-తుంగతుర్తి



సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన తర్వాత దేశంలోనే ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని, తీర్పు వెలువడిన ఆరు నెలల్లోనే తెలంగాణ ప్రభుత్వం ఏకసభ్య కమిషన్ ద్వారా సమగ్ర అధ్యయనం చేయించిందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేసిన ఎస్సీ వర్గీకరణ బీసీ కులగణన కోసం కృతజ్ఞత సభ కోసం నిర్వహించిన సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేసిన బీసీల కులగణనతో పాటు ఎస్సీ వర్గీకరణ చేసినందుకు ఈనెల 16న నియోజకవర్గ కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే కృతజ్ఞత సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశానికి రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. కృతజ్ఞత సభను జయప్రదం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్న యాదవ్,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్ రావు,ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు,తుంగతుర్తి మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్,తిరుమలగిరి,తుంగతుర్తి, మోత్కూర్,శాలిగౌరారం మండలాల మార్కెట్ కమిటీ చైర్మన్లు,తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుడిపాటి నరసయ్య,నియోజకవర్గంలోని వివిధ మండలాల మండల పార్టీ అధ్యక్షులు మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు యూత్ కాంగ్రెస్,ఎన్ ఎస్ యు ఐ నాయకులు వివిధ గ్రామాల పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వీధి దీపాలు ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ



పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ లో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ మాట్లాడుతూ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ లో వెంకటేశ్వర దేవాలయం ఆర్చి నుండి ఎస్పీ ఫంక్షన్ హాల్ వరకు నూతనంగా విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేశారని వాటికి విద్యుత్ దీపాలు అమర్చలేదన్నారు .నిత్యం వందల మంది ఈ రోడ్డుపై ప్రయాణం చేస్తున్నారని, రాత్రి వేళలో విద్యుత్ దీపాలు లేక అంధాకారంగా ఉంటుందని చెప్పారు. మహిళలు వృద్ధులు పిల్లలు రాత్రి వేళలో ఈ రోడ్డు వెళ్లాలంటే భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వార్డులో నెలకొన్న మౌలిక సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రస్తుత వేసవి కాలంలో మంచినీరు ప్రతిరోజు వచ్చే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, మనుల అరుణ,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

టీబీ రహిత భారత్ నిర్మాణంలో భాగస్వాములు కావాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల



టీబీ రహిత భారత్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ పి నాగిని అన్నారు. నిక్షయ శివిర్ 100 రోజుల కార్యక్రమం సందర్భంగా మంగళవారం నేరేడుచర్ల మున్సిపాలిటీ కార్యాలయంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షయ వ్యాధి లక్షణాలైన దగ్గు, కళ్లెలో రక్తం పడటం, రాత్రి పూట జ్వరంతో చెమటలు పట్టడం, ఆయాసం,ఆకలి లేక పోవడం, బరువు తగ్గడం, నీరసం వంటి లక్షణాలు ఉన్నవారు వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకోవాలని కోరారు.తెమడ పరీక్షలు,డిజిటల్ చెస్ట్ ఎక్స్ -రే లు, రక్తపోటు, మధుమేహం పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. క్షయ వ్యాధిపై అందరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ శిబిరంలో 30 మంది తెమడ పరీక్షలు, 120 మంది డిజిటల్ ఎక్స్-రేలు,మధుమేహం, రక్తపోటు తదితర పరీక్షలు చేయించుకున్నారని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో మున్సిపల్ కమిషనర్ ఏ. అశోక్ రెడ్డి, సిహెచ్ఓ శ్రీనివాస్, సూపర్వైజర్ వెంకటేశ్వర్లు, యం.ఎల్ హెచ్ పిలు రమ్య, విద్య, రచన, ల్యాబ్ టెక్నీషియన్ శారద, మమత, కిరణ్, ఎక్స్- రే టెక్నీషియన్ ప్రసాద్, హెల్త్ అసిస్టెంట్లు జి.యం నర్సయ్య,జి.సునీత, ఆశా వర్కర్లు గుర్వమ్మ, సునీత, రాజ్యం, మంజుల, విజయనిర్మల, మున్సిపాలిటీ సిబ్బంది వెంకట్, జానీ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

జట్టంగి అమ్మక్క మృతి కాంగ్రెస్‌కు తీరని లోటు

నవతెలంగాణ-నూతనకల్

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు ,కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు జట్టంగి గణేష్ నాయనమ్మ జటంగి అమ్మక్క మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డిలు అన్నారు మంగళవారం మండల కేంద్రంలో ఆమె దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్ జిల్లా కాంగ్రెస్ నాయకులు దరిపెల్లి వీరన్న గుగులోతు కృష్ణా నాయక్, మండల నాయకులు మూడ్ మోహన్ నాయక్ తొనుకునూరి సైదులు గౌడ్, బొడ్డుపెల్లి అంజయ్య భూరెడ్డి సంజీవరెడ్డి, ఉప్పల పాపయ్య , బొల్క సైదులు యాదవ్ కొరివి గంగయ్య, తదితరులు ఉన్నారు,

ఇసుక ట్రాక్టర్లను పట్టివేత

నవతెలంగాణ-నూతనకల్

ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను సోమవారం రాత్రి పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహేంద్రనాథ్ మంగళవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని మాచనపల్లి, లింగంపల్లి శివారులో గల పాలేరు వాగుల నుండి ఇసుక ను అక్రమంగా తరలిస్తున్న సురిగి హరికృష్ణ ,కారింగుల వెంకన్న ట్రాక్టర్లను పట్టుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక అవసరాలకు ప్రభుత్వం సాండ్ టాక్స్ లో పెట్టిన నిబంధనల ప్రకారం బిక్కుమల్ల శివారిలో గల వాగులో మాత్రమే ప్రభుత్వాన్ని నిబంధనలను పాటిస్తూ ఇసుకను వాడుకోవాలని సూచించారు అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తొట్ల మల్సూర్ 26 వర్ధంతి

నవతెలంగాణ-క్లాక్‌టవర్



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్.కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తొట్ల మల్సూర్ 26 వర్ధంతిని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య భవన్లో నిర్వహించారు. సందర్భంగా తెలంగాణ కల్లుగీత సంఘం జిల్లా అధ్యక్షులు కొండా వెంకన్న మాట్లాడుతూ ఒక సామాన్య కళ్ళు గీత కార్మిక కుటుంబంలో జన్మించి గీత కార్మికుడిగా పాలేరుగా పనిచేసి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్నారని తెలిపారు. ,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నిక చిల్పకుంట్ల సింగల్ విండో చైర్మెన్‌గా నూతనకల్లు జెడ్పీటీసీగా రెండుసార్లు ఎన్నికై ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అన్ని గ్రామాలలో గ్రామ కమిటీలు వేసి గీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా పెంపునకు కృషి చేశారన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వృత్తి సంఘాల జిల్లా కన్వీనర్ గంజి మురళీధర్, జిల్లా అధ్యక్షుడు కొండ వెంకన్న జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పల గోపాల్, కనగల్ మండల కార్యదర్శి సోము ముత్యాలు, సురేష్ ,రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు వేతనాలు వెంటనే విడుదల చేయాలి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మధ్యాహ్న భోజన కార్మికులకు రావలసిన పెండింగ్ వేతనాలు బిల్లులు వెంటనే విడుదల చేసి, ఇచ్చిన ,పదివేల వేతనం చెల్లించాలని మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా కార్యదర్శి పోలే సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం వనార్కట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నెమ్మాని, తొండలవాయి, అక్కనపల్లి, అమ్మనబోలు, నక్కలపల్లి ,షాపల్లి, పల్లెపాడు తదితర పాఠశాలలో కార్మికులను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు సుమారుగా 8 నెలల నుంచి గుడ్ల బిల్లులు, మూడు నెలల నుంచి గౌరవ వేతనం, మెనూ చార్జీలు రాక అప్పులు తెచ్చిన దగ్గర వడ్డీలు కట్టలేక అవమానాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చే అతి తక్కువ గౌరవ వేతనం, మెనూ చార్జీలు సకాలంలో చెల్లించి కార్మికులను ఆదుకోవాలని, ప్రభుత్వం అధికారంలోకి రాగానే కార్మికులకు పదివేల వేతనం చెల్లిస్తామని తమ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా కార్మికులకు పదివేల రూపాయల వేతనం చెల్లించి మాట నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల కార్యదర్శి చింత సంగీత మండల నాయకులు బత్తిని సునీత, ఆండాలు, సుశీల, యాదమ్మ ,అరుణ, శైలజ, నాగమ్మ, అక్కనపల్లి యాదమ్మ, మంద రేణుక తదితరులు పాల్గొన్నారు.

పలుకుటుంబ సభ్యులకు రవీందర్ పరామర్శ

నవ తెలంగాణ- నకిరేకల్

నకిరేకల్ పట్టణ పరిధిలోని కడపర్తి రోడ్డులో నివాసం ఉంటున్న వ్యాపారి మిర్యాల మురళి ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ పరామర్శించారు. ఈ సందర్భంగా మురళి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతున్న నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని చీమలగడ్డకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సుంకరి సైదులు భార్య పార్వతమ్మను పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందజేశారు.

విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని దామెర భీమనపల్లి ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు సేవాస్ఫూర్తి ఫౌండేషన్ ఎన్నారై వారి ఆధ్వర్యంలో 10 ఉచిత సైకిళ్లను పంపిణీ చేశారు..ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఎంఈఓ బిట్టు శ్రీనివాస్,కే సంజీవరావు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాట్కో ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

మండలంలోని నాయకుని తండ గ్రామంలోనాట్కో ట్రస్టు (నాట్కో ఫార్మా కంపెని) ఆధ్వర్యంలోఎల్వి ప్రసాద్ ఐ హాస్పిటల్ ధూళిపాల వారి సహకారంతో నాట్కో ట్రస్ట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మురళీధర్ సమక్షంలో మంగళవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని మాజీ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మెరావత్ మునినాయక్ ప్రారంభించారు.ఈసందర్భంగా మునినాయక్ మాట్లాడుతూ నాట్కో ట్రస్టు చేస్తున్నటువంటి సేవలు తిరుమలగిరి సాగర్ , పెద్దవూర మండలాలలో గిరిజన బడుగు బలహీన వర్గాల ప్రజలకు వరం లాంటిదని కొనియాడినారు.ఈకార్యక్రమంలో నాట్కో ట్రస్ట్ సిబ్బంది - నాగమణి, చీనా, లక్ష్మ కాశయ్య, వస్రం పాల్గొన్నారు .ఎల్వి ప్రసాద్ ఐ హాస్పిటల్ ధూళిపాల నుండి కోఆర్డినేటర్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

కవి రఘువీర్ ప్రతాప్‌కు సన్మానం

నవతెలంగాణ-నార్కట్ పల్లి

పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ ఎండి ఇస్మాయిల్ అధ్యక్షతన సిలివేరు సాహితీ కళా పీఠం వారిచే నిర్వహించబడిన కవి సన్మానం పుస్తక పరిచయ కార్యక్రమంలో భాగంగా గజల్స్,త్రిపదలు, మణిపూసలు, రుబాయిలు రెక్కలు ,హైకూలు ,నానీలు మొదలైన తెలుగు సాహితీ ప్రక్రియలలో సాహితీ రచనలు చేసిన తెలుగు విశ్వవిద్యాలయ కీర్తి పురస్కార గ్రహీత అయిన రఘువీర్ ప్రతాప్‌ను కవి రాధారపు బిక్షపతి కళాబృందం సన్మానించింది. అదేవిధంగా రఘువీర్ ప్రతాప్ రాసిన మరువంపు పూల మట్టి తీగ పుస్తకాన్ని పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ సమర్పకులు సిలి వేరు లింగమూర్తి , కవులు పెండోట సోము దేవదానం, గాంధీ విశ్వవిద్యాలయం డి నరసింహ, కళాశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం ,తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ తల్లి జాతరలో బుసిరెడ్డి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ -పెద్దవూర

నల్లగొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం,పెద్దవూర మండలం,చలకుర్తి గ్రామ గంగమ్మ తల్లి జాతర సందర్భంగా కమిటీ వారి ఆహ్వానం మేరకు మంగళవారం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. పూజానంతరం గ్రామ కమిటీ వారు బుసిరెడ్డి పాండురంగారెడ్డి శాలువాతో ఘన సన్మానం చేశారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని ప్రజల అందరి మధ్యలో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మాజీ వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి,చలకుర్తి మాజీ సర్పంచ్ గుడారివెంకటేశ్వర్లు యాదవ్,కట్టాం సతీష్ గౌడ్,నల్లా అంజిరెడ్డి,చిమట శంకర్ యాదవ్,కొట్టే బాలయ్య యాదవ్, గంగుల గోవింద్,కట్టెగుల్ల శ్రీరాములు,గజ్జల నాగార్జున, వైఎస్ఆర్ బిపిఆర్ అధ్యక్షుడు గడ్డం సజ్జన్,పోలోజు రమేష్ చారి, వంగాల భాస్కర్ రెడ్డి,గజ్జల శివారెడ్డి, చలకుర్తి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అచల గురు మందిరం వార్షికోత్సవం

నవ తెలంగాణ- నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని అచల గురు మందిరం 41 వార్షికోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మిట్టపల్లి కృష్ణమూర్తి, పసుపర్తి ధనమ్మ, కాసం సుకన్య, దేవరశెట్టి మధుసూదన్, కాసం దయానందం, కోటగిరి పద్మజ, రేపాల నిర్మల, పందిరి పుష్ప, శివకోటి రాజ్యలక్ష్మి, గుడిపాటి జయ, భజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పొలంబాట కార్యక్రమం

నవ తెలంగాణ -నకిరేకల్

బీజేపీ మండల అధ్యక్షులు బుడిగే సైదులు ఆధ్వర్యంలో నకిరేకల్ మండలం మండలాపురం గ్రామంలో పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గోలి మసూద్ రెడ్డి రైతుల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. కార్యక్రమంలో గుడుగుంట్ల సాయన్న, జిల్లా డాకయ్య, యానాల శ్రీనివాసరెడ్డి, చినేని జానీ, వెంకట్ రెడ్డి, చనగాని రాములు, బండమీది శ్రీకాంత్, తీగల శ్రీనివాస్, తీగల రమేష్, మనోహర్ పాల్గొన్నారు.

సీఎం, మంత్రులు, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ -చండూరు

చేనేతలకు లక్ష రూపాయలు రుణ మాఫీ చేస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసిన సందర్భంగా మంగళవారం చేనేత పరిరక్షణ సేవా సమితి (సిపిఎస్) ఆధ్వర్యంలో చండూరు మున్సిపల్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కోడి శ్రీనివాసులు ,సహకార సంఘం ప్రధాన కార్యదర్శి కర్నాటి శ్రీనివాసులు, సిపిఎస్ నాయకులు రాపోలు జగదీష్, కార్మిక సంఘం ఉపాధ్యక్షులు జూలూరు వెంకటేశం, బొల్ల వెంకటేశం, చిట్టిపోల్ వెంకటేశం, కోశాధికారి వర్కాల విజయ్, రాపోలు జగదీష్, ప్రధాన కార్యదర్శి దూస గణేశ్, తదితరులు పాల్గొన్నారు.

బైకుల దొంగ అరెస్టు



● ఐదు బైకులు స్వాధీనం

నవతెలంగాణ-భువనగిరి

మోటార్ బైక్ లను దొంగతనం చేస్తున్న దొంగను పట్టుకున్నట్లు భువనగిరి పట్టణ ఇన్‌స్పెక్టర్ సురేష్‌కుమార్ తెలిపారు. మంగళవారం భువనగిరి పట్టణ పోలీస్‌స్టేషన్‌లో నిందితున్ని మీడియా ముందు ప్రవేశ పెట్టి వివరాలను వెల్లడించారు. భువనగిరి పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తా వద్ద వెహికల్ చెక్ చేస్తుండగా నేరస్తుడు బండారి వెంకటేష్ ని పట్టుబడి చేసి విచారించగ అతను చేసిన నేరాలను ఒప్పుకున్నాడు.అతని వద్ద నుండి 5 మోటార్ బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈ నెల 10వ తేదిన పట్టణంలోని సాయిబాబా ముందు పార్క్ చేసిన బైక్‌ను దొంగిలించి హైద్రాబాద్‌లో అమ్మడం కోసం వెళ్తున్న సమయంలో పట్టుకున్నారు.తుర్కపల్లి మండల కేంద్రంలోని రాంనగర్‌కు చెందిన బండారు వెంకటేష్ లారీ డ్రైవింగ్ చేసేటప్పుడు మద్యం, చెడు వ్యసనాలకు బానిసయ్యాడు. అతని డ్రైవింగ్ ద్వారా వచ్చిన డబ్బులు అతని వ్యక్తిగత, కుటుంబ అవసరాలకు సరిపోకపోవడంతో పబ్లిక్ ప్లేస్ లలో పార్క్ చేసిన బైక్ ల తాళాలు విరగొట్టి దొంగతనం చేసేవాడని తెలిపారు. దోచుకున్న బైక్ లను అమ్మి వచ్చిన డబ్బుతో అతను జల్సాలు చేసే వారని ఇదే క్రమంలో అనుకోని వరుసగా బీబీనగర్‌లోని ఎయిమ్స్ ఆసుపత్రి వద్ద, యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామంలోని ఒక ఇంటి ముందు, భువనగిరి పట్టణంలోని రేణుకవైన్స్, సాయిబాబా వద్ద, ఘట్కేసర్ లోని యమ్నం పేట ఎక్స్‌రోడ్డు పక్కన ఆక్టివా దొంగలించినట్లు ఒప్పుకున్నాడు. నిందితున్ని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు.

రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి బాధ్యత లేదు

● మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-రామన్నపేట



సాగు నీరు అందక పచ్చని పంట పొలాలు కండ్ల ముందే ఎండిపోయి రైతన్న తల్లడిల్లుతున్న పరిస్థితి చూస్తుంటే కాంగ్రెస్‌కు రైతుల పట్ల బాధ్యత లేకుండా వ్యవహరిస్తుందని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆరోపించారు. మంగళవారం మండలంలోని రామన్నపేట, కొమ్మాయిగూడెం గ్రామాలలోని ఎండిపోయిన పంట పొలాలను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన బాధిత రైతులను పంటలను కాపాడుకోవడానికి చేసిన ప్రయత్న వివరాల అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇది పూర్తిగా కాంగ్రెస్ అవగాహన రాహిత్యంతోనే పంటలు ఎండిపోతున్నాయని, ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు అని ఆయన విమర్శించారు. రైతులు ఆరుగాలం కష్టపడి పంటలు పండిస్తుంటే సాగునీరు లేక, కరెంటు లేక రైతుల పొలాలు ఎండుతున్నాయన్నారు. పశువులకు మేతగా మారుతున్నాయని, రాష్ట్రంలో అనేక సమస్యలతో రైతులు సతమతం అవుతున్నారన్నారు.ఎండిపోయిన పంట పొలాలకు ఎకరానికి 60 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు పోచబోయిన మల్లేశం, మాజీఎంపీపీ నీల దయాకర్, మాజీ ఎంపీటీసీలు సాల్వేరు అశోక్, దోమల సతీష్, గోరిగె నరసింహ, ఆమేర్, మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, నాయకులు బొక్క మాధవరెడ్డి, ఎస్.కె.చాంద్, జాడ సంతోష్, మిర్యాల మల్లేష్, రామిణి లక్ష్మణ్, బద్దుల రమేష్, బత్తుల వెంకటేష్, ఆవుల నరేందర్, శ్రీశైలం, జెట్టి శివప్రసాద్, ఆవుల శ్రీధర్, గర్దాస్ కరుణాకర్, బొడ్డుపల్లి రాజు, లవణం రాము, బాలగోని శివ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



పేదల శ్రేయస్సు కోసమే సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-అర్వపల్లి

పేదల శ్రేయస్సు కోసమే సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలోని శ్రీరామ ఫంక్షన్ హాల్లో 96 మందికి 96,1136 రూపాయల కళ్యాణ్ లక్ష్మి పథకం షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అనునిత్యం పేదల సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు. అంతకుముందు ఆయనకు పార్టీ కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు డైరెక్టర్లు తహసీల్దారులు మధుకర్ రెడ్డి భైరబోయిన మహారాజు సైదులు పాల్గొన్నారు.

గంజి సాయిరాం ను అభినందించిన ఎమ్మెల్యే వీరేశం

నవ తెలంగాణ -నకిరేకల్

నకిరేకల్ పట్టణానికి చెందిన గంజి సాయిరాం తమిళనాడు-చెన్నై లో గల డాక్టర్ ఎం జి ఆర్ ఎడ్యుకేషనల్ అండ్ రిసెర్చ్ ఇనిస్టిట్యూట్ యూనివర్సిటి నందు పి.హెచ్.డి విద్యార్థిగా సోమవారం సాయంత్రం విడుదల చేసిన ఫలితాల్లో ఎంపిక కాగా స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం మంగళవారం పన్నాలగూడెంలోని తన క్యాంప్ కార్యాలయంలో అభినందించారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ లో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేసి, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో డాక్టర్ ఎం జి ఆర్ ఎడ్యుకేషనల్ అండ్ రిసెర్చ్ ఇనిస్టిట్యూట్ యూనివర్సిటి వారు నిర్వహించిన ప్రవేశపరీక్ష, ప్రజంటేషన్ , ఇంటర్వ్యూలో ఉత్తమ ప్రతిభ కనబరచి ఎంపిక కావడం, ఫిజికల్ ఎడ్యుకేషన్ మీద ఉన్న ఆసక్తితో అదే విభాగంలో ఉన్నత చదువు కొనసాగించడం సంతోషించదగిన విషయం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నకిరేకంటి ఏసుపాదం, నరేందర్, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎండిన పంటలను పరిశీలన

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని కురారం గ్రామంలో ఎండిపోయిన పంట పొలాలను మంగళవారం సీపీఐ మండల కార్యదర్శి చెవుల లింగం ఆధ్వర్యంలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అన్ని బోర్లు, బావుల్లో ం భూగర్భజలాలు అడుగంటిపోయాయని, దాదాపు ఒక్కో రైతు రూ.లక్షల పెట్టుబడులు పెట్టారన్నారు. మండలంలో గొలుసుగట్టు చెరువుల ద్వారా చెరువులకు కొండేరు చెరువురెడ్డి చెరువు సింగారం గ్రామంలో రెడ్డిగూడెం చెరువు ఈ రెండు చెరువుల నింపుకొని ఈ మండలంలో గొలుసుకట్టు చెరువులను నింపితే రైతులకు ఎంతో మేలు జరిగేదన్నారు. ఈ కార్యక్రమంలో నందా బలయ్య, పెంటపర్తి రవీందర్‌రెడ్డి, జూకంటి రజనీకాంత్,నంద వీరేశం, రాగుల నరేష్ ఎర్రగుంట సంజీవ, జంగా అంజయ్య పాల్గొన్నారు.

పాముకుంటలో యథేచ్ఛగా 12 బెల్ట్ షాపులు

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం పాముకుంట గ్రామంలో 12 బెల్ట్ షాపులు యథేచ్ఛగా నడవడంతో ప్రజలు ఆర్థికంగా ఆరోగ్యపరంగా అనేక ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ నాయకులు రంగా నరేష్‌గౌడ్ తెలిపారు.మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.వారం రోజుల కింద గ్రామంలో చేసుకొన్న ఏకగ్రీవ తీర్మాన ప్రకారం ఒక బెల్ట్ షాప్ కూడా ఉండొద్దని అనుకోగా కొందరు బెల్టు షాపు నిర్వాహస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్నారు.దీంతో 24 గంటలు మద్యం అందుబాటులో ఉండడంతో ప్రజలు ఆర్థికంగా,ఆరోగ్యంగా నష్టపోతున్నారని తెలిపారు.వెంటనే ఎక్సైజ్ అధికారులు స్పందించాలని కోరారు

శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య జాతర

నవతెలంగాణ-మోతె

ఈ నెల 13, 14 తేదీల్లో ఖమ్మం సూర్యాపేట రహదారి మార్గంలో వెలసిన శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య జాతరను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 13వ తారీఖున శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 14న మోతె గ్రామంలో అమ్మవారికి ప్రభబండ్ల ఊరేగింపుతో బోనాలు , అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

నవతెలంగాణ

ఉత్తమ ఉపాధ్యాయుల కోసం బీఈడీ కళాశాలలు ప్రమాణాలు పాటించాలి

- ఉప కులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్



నవ తెలంగాణ-నార్కట్ పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం, అకాడమిక్ ఆడిట్ సెల్ ఆధ్వర్యంలో యూనివర్సిటీ పరిధిలోని బిఈడి కళాశాలల అకాడమిక్ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప కులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్ కళాశాలల ప్రిన్సిపాల్ యాజమాన్యాలకు విద్య ప్రమాణాలు మెరుగుపరచుటకు తగు సూచనలు చేశారు. దేశ భవిష్యత్తును దిశా నిర్దేశం చేయగల శక్తిమంతమైన సమాజాన్ని సృష్టించే గురుతర బాధ్యత బీ ఈడీ కళాశాలలపై ఉందన్నారు. ఈ కార్యక్రమం లో డా వై ప్రశాంతి, డిప్యూటీ డైరెక్టర్ డా జయంతి, డా అమరేందర్, వివిధ బి ఈ డీ కళాశాలల ప్రిన్సిపాళ్ళు పాల్గొన్నారు.

వాటర్ స్పోర్ట్స్ అకాడమీ ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

నవ తెలంగాణ సూర్యాపేట కలెక్టరేట్

గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యములో 2025-26 విద్యాసంవత్సరానికి వాటర్ స్పోర్ట్స్ అకాడమీ, బోయినపల్లి యందు 5వ తరగతిలో ప్రవేశాల కొరకు అలాగే 6, 7, 8వ తరగతుల యందు బ్యాక్ ల్యాక్ సీట్ల కొరకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, కె.శంకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వాటర్ స్పోర్ట్స్ అకాడమీలో కాయాకింగ్, కినోయింగ్, సెయిలింగ్, ఫెన్సింగ్ మొదలైన క్రీడల యందు బాల, బాలికలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. 5వ తరగతి ప్రవేశానికి గాను విద్యార్థిని, విద్యార్థుల ఎత్తు, బరువు, స్టాండింగ్ జంప్, బ్రాడ్ జంప్, వర్టికల్ జంప్, మెడిసిన్ బాల్ త్రో, 30 మీటర్ల ఫ్లైయింగ్ స్టార్ట్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, శెటిల్ రన్, 800 మీటర్ల పరుగు పందెం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 5వ తరగతిలో ఖాళీగా ఉన్న సీట్లు (40), 6వ తరగతిలో (04), 7వ తరగతిలో (06), 8వ తరగతిలో (04) సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు.ఈ ప్రవేశానికి వయసు తేదీ.31.08.2025 నాటికి 9 నుండి 11 సంవత్సరాల వయసు వుండి ప్రస్తుతము 4వ తరగతి చదువుతున్న జిల్లాలోని గిరిజన బాల బాలికలు అర్హులు అని తెలిపారు. దరఖాస్తు పారములు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం యందు పొందగలరని, ఆసక్తి కలిగిన గిరిజన విద్యార్థులు (02) పాస్ పోర్టు సైజు ఫోటోలు, ప్రస్తుతము చదువుతున్న పాఠశాల బోనఫైడ్, ఆధార్ కార్డు, పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రము దరఖాస్తు ఫారముతో జతపరిచి జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఈ 17 సాయంత్రం ఐదు గంటల వరకు సమర్పించాలని తెలిపారు.

'రేవంత్ రెడ్డి సర్కారుతో తాడోపేడో'

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ చట్టం అయ్యేంతవరకు ఉద్యోగ నియమకాలనీ నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 9 నుండి నిరావధిక దీక్షలు చేపట్టడం జరిగిందని మహాజన సోషలిస్టు పార్టీ (ఎంఎస్పి) సూర్యాపేట జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు చింత వినయ్ బాబు మాదిగలు అన్నారు. మంగళవారం 3వ రోజు కొనసాగుతున్న దీక్షలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వర్గీకరణపై రేవంత్ రెడ్డి సర్కారుతో తాడోపేడు తేల్చుకోవడానికి ఎంఆర్పిఎస్ సిద్ధమవుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి, నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ, బోడ శ్రీరాములు మాదిగ, ఎర్ర వీరస్వామి మాదిగ, ములకలపల్లి రవి మాదిగ, కనుకుంట్ల వెంకన్న మాదిగ దాసరి వెంకన్న మాదిగ బొడ్డు విజయ్ కుమార్ మాదిగ, వల్దాస్ జానీ జే మాదిగ, గంట బిక్షపతి మాదిగ, మేడి కృష్ణ మాదిగ పడిదల సోమన్న మాదిగ, దైద శ్రీను మాదిగ, సిరపంగి లింగస్వామి మాదిగ, చింత వెంకన్న మాదిగ,పంతం లింగన్నమాదిగ, చిప్పలపల్లి అరుణ్ కుమార్ మాదిగ, కొంగర సైదులు మాదిగ, బొజ్జ సుమన్ పాల్గొన్నారు.

చెరువు తూమును ధ్వంసం చేసిన దుండగులు

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

సాగునీటితో పాటు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో మండలంలోని ఏపూరు సుబ్బ సముద్రం చెరువుకు కొందరు గుర్తుతెలియని వ్యక్తులు తూము ద్వంసం చేసి నీటిని వృధాగా తరలిస్తున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గత ఐదు రోజులుగా సుబ్బ సముద్రం చెరువు తూముకు ఉన్న తలుపులను, ఇనుప ప్లేట్లను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడంతో నీరు వృధాగా పోతుందని రైతులు మంగళవారం విలేకరులకు సమాచారం ఇచ్చారు.



ఆ చెరువు నీరు నేరుగా ఏట్లో కి వృధాగా వెళ్ళిపోతుందని రైతులు వాపోయారు. ఈవిషయమై రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ సమస్య పరిష్కారం చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని గ్రామానికి చెందిన రైతులు ఆరోపించారు. తూమును వెంటనే మూసి వేయకపోతే మరో రెండు మూడు రోజుల్లో చెరువులో ఉన్న నీరు మొత్తం ఖాళీ అయ్యే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఐబీ ఏఈ రామారావు వివరణ..

తూము తీసిన మాట వాస్తవమేనని ఇటీవల గుర్తుతెలియని వ్యక్తులు తీసిన తూమును మా సిబ్బందితో పూడ్చివేశామని మళ్లీ రాత్రి వేళలో కొందరు తూము పగలగొట్టారని ఐబి ఏఈ రామారావు వివరణ ఇచ్చారు. తూము పగలగొట్టిన వ్యక్తులపై పోలీసులకు ఫిర్యాదు చేసి తూము మరమ్మతులు చేపట్టి నీళ్లను ఆపుతామని తెలిపారు.

తొట్ల మల్సూరు ఆశయ సాధనకు కృషి చేయాలి

- కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు

నవ తెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ రైతాంగ సాయుధపోరాట యోధులు, కల్లుగీత కార్మిక



సంఘం ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షులు తొట్ల మల్సూరు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. తొట్ల మల్సూర్ 26వ వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక సంఘ కార్యాలయంలో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన నివాళు లు అర్పించి మాట్లాడారు. తుంగతుర్తి తాలూక నూతనకల్లు మండలం చిల్పకుంట్ల గ్రామంలో 1924లో మల్లయ్య కనకమ్మల తొలిసంతానంగా తొట్ల మల్సూర్ జన్మించారని తెలిపారు. పాలేరుగా తన జీవితాన్ని ప్రారంబించి ప్రజా ఉద్యమ నాయకుడిగా ఎదిగారని పేర్కొన్నారు. తన 17 ఏట నిజాం సర్కారు ఎలుబడిలో విస్నూరి దోరల కుటుంబాలు ఎర్రబాడు, జేన్నారెడ్డి భూస్వాముల పెత్తందారి విధానం క్రింద గ్రామాలు నలుగుతున్న కాలంలో కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన ఏర్పడిన గుత్ప సంఘంలో సభ్యుడిగా చేరారని తెలిపారు. మొదట బీంరెడ్డి నర్సింహారెడ్డి దళంలో వున్న మల్సూర్ దళనాయకుడి స్థాయికి ఎదిగారని ఆనాడు ఆయుదాలలో ప్రదానమైన స్టెన్ గన్ ను కేటాయించారని దాంతో స్టెన్ గన్ మల్సూర్ గా గుర్తింపు పొందారని కొనియాడారు. 1976లో ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ కాలంలో 16 నెలల పాటు సెంట్రల్ జైల్లో నిర్భందించబడ్డారని చెప్పారు.1960వ సంవత్సరం నుండి కమ్యూనిస్టు పార్టీలో క్రీయాశీలకంగా పనిచేస్తూ కొంతకాలం పాటు కల్లుగీత వృత్తిని కొనసాగించారని పేర్కొన్నారు. 1995లో నూతనకల్లు జెడ్పిటిసి సభ్యునిగా నల్గొండ జిల్లా పరిషత్కు ఎన్నికయ్యారని వివరించారు. 1978లో ఏపి కల్లుగీత కార్మికసంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడని తెలిపారు.11-3-1999 సంవత్సరం మరణించేవరకు సంఘం ఉ పాధ్యక్షునిగా పనిచేశారని పేర్కొన్నారు. అనంతరం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏల్గూరి గోవిందు, మడ్డి అంజిబాబులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అబ్బగాని బిక్షం, గునగంటి కృష్ణ, జిల్లా సహ కార్యదర్శి ఉయ్యాల నగేష్, బట్టుపల్లి నాగమల్లయ్య, నోముల వెంకన్న, గుండగాని శ్రీనివాస్, బోడ పరశు రాములు, బోడ సైదులు, రాచకొండ నాగరాజు, మామిడి వెంకన్న ,మడ్డి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్: : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, ఆంధ్ర ప్రదేశ్ కల్లుగీత కార్మిక సంఘం ఉమ్మడి రాష్ట్ర మాజీ అధ్యక్షులు, తొలి మాజీ జెడ్పిటిసి సభ్యుడు కామ్రేడ్ తొట్ల మల్సూర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బత్తుల జనార్ధన్ గౌడ్ పిలుపునిచ్చారు.



మంగళవారం మండల కేంద్రంలోని కామ్రేడ్ తొట్ల మల్సూర్ స్మారక భవనంలో ఆయన 26వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. అతను పాలేరుగా పనిచేస్తున్న రోజుల్లోనే నాటి నైజం సర్కారుకు వ్యతిరేకంగా జేన్నారెడ్డి ప్రతాపరెడ్డి దేశ ్ౖమక్కులకు వ్యతిరేకంగా భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. గీత కార్మిక కుటుంబానికి చెందిన అతను తన కులస్తులతోపాటు, గీతా కార్మిక వృత్తి చేసే వారందరి హక్కుల సాధన కోసం గీచేవాడిదే చెట్టు అనే నినాదంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గీతా కార్మికులను ఐక్యం చేసి అనేక హక్కులను సాధించాడన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ మండల నాయకులు తొట్ల అచ్చయ్య లింగయ్య తోనుకునూరి లక్ష్మయ్య పన్ను అప్పయ్య గుండ గాని సత్యనారాయణ తొట్ల బాలమల్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రణయ్ హత్య కేసులో న్యాయం గెలిచింది : కేవీపీఎస్

నవతెలంగాణ -నాగార్జున సాగర్/పెద్దవూర

ప్రణయ్ హత్య కేసులో కోర్టు తీర్పుతో కుల దురహంకారులకు కనువిప్పు కలగాలని ,న్యాయం గెలిచిందని కేవీపీఎస్ జిల్లా నాయకులు దొంతాల నాగార్జున అన్నారు. మంగళవారం స్థానికంగా ఆయన ఆయన మాట్లాడుతూ 2018లో వైశ్య కులానికి సంబంధించిన అమృతను కులాంతర వివాహం చేసుకున్నాడనే పేరిట పెరుమాళ్ళ ప్రణయ్ అనే దళిత యువకుడిని అత్యంత కిరాతకంగా కోటి రూపాయలు ఇచ్చి హత్యగావింపజేసిన మారుతి రావు 2020లో ఆత్మహత్య చేసుకున్నాడని మిగిలిన ఏడుగురు నిందితులలో ఏ2 శర్మకు ఉరిశిక్షతోపాటు మరో ఆరుగురికి జీవిత ఖైదు విధించి ఇచ్చిన తీర్పును కేవీపీస్ సంపూర్ణంగా స్వాగతిస్తుందన్నారు. పెద్దవూర మండలకేంద్రంలో జాతీయ నాయకుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ తీర్పు తర్వాత ప్రణయ్ కుటుంబానికి అమృత ,బాలస్వామికి పూర్తిస్థాయి రక్షణ కల్పించాలని కోరారు .ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ పెద్దవూర మండల అధ్యక్షులు దోరేపల్లి మల్లయ్య, చుక్కా రమేష్, పిల్లిపాక రమణ, ఎల్లయ్య, నాగయ్య,తదితరులు పాల్గొన్నారు.



నార్కట్ పల్లి: పెరుమాండ్ల ప్రణయ్ హత్య కేసులో నల్గొండ జిల్లా కోర్టు ఒకరికి ఉరిశిక్ష మరో ఆరుగురికి జీవిత ఖైదు శిక్ష విధిస్తూ ఇచ్చిన తీర్పును కులవక్ష వ్యతిరేక పోరాట సంఘం స్వాగతిస్తుందని కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యుడు దండు రవి అన్నారు. నల్గొండ జిల్లా కోర్టు ప్రణయ్ హత్య కేసులో ఇచ్చిన తీర్పు సందర్భంగా మాట్లాడుతూ ఈ తీర్పుతో కుల దురహంకారులకు కనువిప్పు కలగాలని న్యాయం గెలిచిందన్నారు. ప్రణయ్ కుటుంబానికి అమృత బాలస్వామికి పూర్తిస్థాయి రక్షణ కల్పించాలని కోరారు .

పోటీ పరీక్షల్లో న్యూ విజన్ విద్యార్థుల ప్రతిభ

నవ తెలంగాణ -నకిరేకల్

వేద అకాడమీ ఆఫ్ అమరావతి వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి హ్యాండ్ రైటింగ్ కాంపిటీషన్లో నకిరేకల్ పట్టణానికి చెందిన న్యూ విజన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకులు సాధించడం జరిగిందని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.అశోక్ కుమార్ తెలిపారు. సెకండరీ స్కూల్ విభాగంలో టంగుటూరి భవ్యశ్రీ మొదటి ర్యాంకు సాధించి లెనోవా టాబ్ గెలుపొందగా, పెండెం చరణ్ రూ.4 వేల నగదు బహుమతి, సీనియర్ సెకండరీ విభాగంలో సంద్ర శ్రావణి రూ.3 వేల నగదు బహుమతి, షీల్డు సాధించారని, అదేవిధంగా మొత్తం 30 మంది విద్యార్థులు వివిధ విభాగాలలో షీల్డు లు, ప్రశంస పత్రాలు సాధించినట్లు పోటీ పరీక్షల ఇంచార్జి కె.రంజిత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు.



పెయింటర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల పట్టణంలోని డా.బిఆర్ అంబేద్కర్ బిల్డింగ్ పెయింటింగ్ యూనియన్ ఆధ్వర్యంలో నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక రామాపురంకు చెందిన పెయింటర్ చింతపల్లి వంశీ భార్య చింతపల్లి కలమ్మ ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. ఆ కుటుంబాన్ని పరామర్శించి వంశీ కి 5వేలు ఆర్థిక సహాయం అందించినట్లు యూనియన్ అధ్యక్షులు వరాల సైదులు తెలిపారు., ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు పంగ వెంకన్న, ఉపాధ్యక్షులు మిర్యాల మల్సూర్, ప్రధాన కార్యదర్శి యడవెల్లి గోపి, కోశాధికారి కుందేటి రాజశేఖర్, సభ్యులు బత్తుల సైదులు,యోనా, శ్రీను, రాజు, పటాస్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ చేపట్టేవరకు గ్రూప్స్ ఫలితాలను ఆపాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్ట రూపం దాల్చే వరకు మరియు తెలంగాణలో గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3 ఉద్యోగ ఫలితాలను నియమాకాలను వెంటనే నిలబదల చేయాలని డిమాండ్ చేస్తూ తిరుమలగిరి మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ నిరసన దీక్ష కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ నిరసన దీక్ష కార్యక్రమాన్ని సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య,బీసీ సంక్షేమ సంఘం తిరుమలగిరి మండలం నాయకులు పోరెల్ల లక్ష్మయ్య ప్రారంభించారు. ఈ దీక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఎస్పి ఉమ్మడి నల్గొండ జిల్లా కో ఆర్డినేటర్ కందుకూరి సోమన్న మాట్లాడారు. ఈ దీక్ష కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకులు కందుకూరి శ్రీను, విహెచ్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వేముల వెంకన్న,డప్పు కళాకారుల సంఘం తిరుమలగిరి మండల శాఖ అధ్యక్షులు కందుకూరి రవి,మండల ఉపాధ్యక్షులు జేరిపోతుల శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శి ఏపూరి ఎల్లయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ పెద్దలు కందుకూరి రోశయ్య, పత్తేపురం నాగార్జున, కందుకూరి రమేష్, ఊడుగు శ్రీను, పత్తేపురం యాదగిరి, ప్రభాకర్, పరుశరాములు, బోడ సోమయ్య బోడ బిక్షపతి, కందుకూరి సోమయ్య, (డబ్బా) కందుకూరి మహేష్ కందుకూరి యాదగిరి, ఈదులరవి, పత్తేపురం వెంకన్న, ఉడుగు రోహిత్, పల్లెర్ల సురేష్, చెరుకు యాదగిరి పాల్గొన్నారు.

అన్ని గ్రామాల్లోనూ ఉపాధి హామీ పనులను ప్రారంభించాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ- నాంపల్లి



మండలం వ్యాప్తంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను అన్ని గ్రామాలలో ప్రారంభించి వ్యవసాయ కూలీలకు, గ్రామీణ పేదలకు పనులు కల్పించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. మంగళవారం మండల కమిటీ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, పోరుబాట లో భాగంగా సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లో వేలాదిమంది రోజు పనులు కల్పించాలని అధికారులకు మొరపెట్టుకుంటే కేవలం కొంతమందికే ఉపాధి హామీలో పనులు కల్పిస్తే మిగతావారు ఏమి పనులు చేసి తమ కుటుంబాలను పోషించుకుంటారని ప్రశ్నించారు. ఇప్పటికే గ్రామాలలో వ్యవసాయ పనులు,ఇతర పనులు చేయడానికి లేక డబ్బులు రాక తమ కుటుంబాలను పోషించుకునే మార్గం లేక అర్ధాకలితో అనేక అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న వారందరికీ పని చూపించాలని, జాబ్ కార్డు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కూలీలు గాదెపాక కృష్ణ, నాంపల్లి యాదయ్య , బోయగూడెం లింగస్వామి,తదితరులు పాల్గొన్నారు.

నూతన గ్రామ పంచాయతీలను రెవెన్యూ గ్రామాలుగా గుర్తించాలి

నవ తెలంగాణ-పెద్ద అడిశర్లపల్లి

ఉమ్మడి మండలంలో నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీలను రెవెన్యూ గ్రామాలుగా గుర్తించి ప్రత్యేక నిధులు కేటాయించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని పావురాలు గట్టు గ్రామంలో ఇంటింటికి సీపీఐ(ఎం) పోరుబాట కార్యక్రమంలో గ్రామ సమస్యలు తెలుసుకుని ఆయన మాట్లాడుతూ గ్రామంలో మౌలిక సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, మంచినీరు, చదువుకోటానికి పాఠశాల భవనాలు, ఆరోగ్య కేంద్రాలు,రోడ్లు, ఇతర సమస్యలతో గిరిజనులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి కావలి కృష్ణయ్య,మూడావత్ చంద్రు నాయక్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

లే ఔట్ రెగ్యులైజరేషన్ లేని ప్లాట్ల రిజిస్ట్రేషన్ చేయవద్దు :కమిషనర్

నవతెలంగాణ-మిర్యాలగూడ



లే ఔట్ రెగ్యులైజరేషన్ లేని ప్లాట్ల రిజిస్ట్రేషన్ చేయవద్దని మునిసిపల్ కమిషనర్ ఎండి. యూసుఫ్ కోరారు. మంగళవారం స్థానిక మునిసిపల్ కార్యాలయ మీటింగ్ హాలులో జరిగిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది, డాక్యుమెంట్ రైటర్స్, టౌన్ ప్లానర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఈ నెలాఖరు వరకు ఎల్ఆర్ఎస్ చేయించుకునే వారికి 25 శాతం రాయితీ ఉందని రిజిస్ట్రేషన్ కు వచ్చే వారికి చెప్పాలని చెల్లింపులు జరిగేలా పని చూడాలని, అప్పుడే రిజిస్ట్రేషన్ చేయాలని ఆయన కోరారు. ఎల్ఆర్ఎస్ అమలుకు పూర్తిగా సహకరిస్తామని సబ్ రిజిస్ట్రార్ బాలరాంయాదవ్ తెలిపారు. సమావేశంలో టీపిఎస్ అంజయ్య ఉన్నారు.

ఎల్ ఆర్ ఎస్ ద్వారా 2.04 కోట్లు ఆదాయం

మిర్యాలగూడ మునిసిపల్ పరిధిలో లే ఔట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్)కింద ఇప్పటివరకు 250 స్థలాల డాకుమెంట్స్ చేశామని సుమారు రూ.2.04కోట్ల ఆదాయం వచ్చిందని మునిసిపల్ కమిషనర్ ఎండి. యూసుఫ్ తెలిపారు. శుక్రవారం 25 శాతం ఎల్ఆర్ఎస్ రాయితీపై తన ఛాంబర్ లో క్రమబద్ధికరించిన సందర్భంగా మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ కోసం సుమారు 14,320 దరఖాస్తులు రాగా వాటిలో 576 డాకుమెంట్స్ కు సరైన ఆధారాలు చూపక, 33 తిరస్కరణకు, 4,112 ప్రోహిబిటెడ్ ఏరియా కింద ఉన్నవి, 8143 స్పష్టంగా ఉన్నాయి ఉన్నాయన్నారు. అంతా స్పష్టంగా ఉన్న వారు వెంటనే ఈ నెల 31లోగా 25 శాతం రాయితీ సద్వినియోగం చేసుకొని క్రమంబద్దికరించుకోవాలని ఆయన కోరారు. ఆయన వెంట టీపిఎస్ అంజయ్య ఉన్నారు.

త్రిబుల్ డీపీఆర్ అలైటెమెంట్‌ను మార్చండి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



త్రిబుల్‌డీపీఆర్ ఆలైటెమెంట్‌ను మార్చాలని త్రిబుల్‌డీపీఆర్ భూనిర్వాసితులు కోరారు.ఈ విషయమై మంగళవారం చౌటుప్పల్,వలిగొండ,భువనగిరి-రాయగిరి, గజ్వేల్,సంగారెడ్డి మునిసిపాలిటీ,రూరల్ ఏరియాల త్రిబుల్‌డీపీఆర్ భూ నిర్వాసిత రైతులు/హెచ్ఎండీఏ ప్లాట్ల యజమానులు త్రిబుల్ ఆర్ భూనిర్వాసిత ఐక్యవేదిక కన్వీనర్ చింతల దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఎన్‌హెచ్ఏఐ రీజినల్ రీజనల్ ఆఫీసర్ హైదరాబాద్‌ని కలిశారు.ఈ సందర్భంగా భూనిర్వాసితులు మాట్లాడారు.తేది 2.03.2025 పత్రికలలో వచ్చిన వార్తా ప్రకారం నార్త్ సైడ్ త్రిబుల్ఆర్అలైన్మెంట్ డీపీఆర్‌లో తప్పులు ఉన్నాయని, రీ సర్వే చేయాలని కేంద్ర ప్రభుత్వం,ఎన్‌హెచ్ఏఐ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిందన్నారు.త్రిబుల్ ఆర్ అలైన్మెంట్‌ని చౌటుప్పల్ ,భువనగిరి,గజ్వేల్,తుప్రాన్, సంగారెడ్డి వద్ద ఔటర్‌రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) నుండి 25-28 కిమీ తీసుకోవడం వలన ముఖ్యంగా మున్సిపల్ ప్రాంతాలు, హెచ్ఎండి లేఅవుట్లు 2-3 భాగాలుగా విడిపోతున్నాయన్నారు.ఈ ప్రాంతాలలో ఎకరాకు రూ.2-5 కోట్ల విలువగల భూములు, గజానికి 20వేల రూపాయలు గల ప్లాట్లు , ఇండ్లు త్రిబుల్ఆర్‌లో పోతున్నాయన్నారు. త్రిబుల్ఆర్ అలైన్మెంట్‌ను 40 కిలోమీటర్లకు తీసుకుపోవడం వలన గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందడంతో పాటు ప్రభుత్వానికి నష్టపరిహారం, బాధితుల సంఖ్య కూడా తగ్గుతుందనానc్రు.ఈ ప్రాంత రైతులు గతంలో వివిధ రకాల ప్రభుత్వ ప్రాజెక్టులు నేషనల్ హైవే లకు, విద్యుత్తు లైనులకు,నీటి కాలువల కోసం రెండు మూడు సార్లు తమ భూములను కోల్పోయారన్నారు. మళ్లీ ఇప్పుడు ఉన్న భూములని త్రిబుల్ఆర్‌లో కోల్పోతున్నారని తెలిపారు.చౌటుప్పల్, బోనగిరి-రాయగిరి, గజ్వేల్, సంగారెడ్డి మున్సిపాలిటీ ప్రాంతాలను, హెచ్ఎండీ ప్రాంతాలను విడదీస్తున్న తప్పులతో కూడిన నార్త్ సైడ్ త్రిబుల్ఆర్ అలైన్మెంట్‌ని ఓఆర్ఆర్ నుండి 28 కిలోమీటర్లకు బదులుగా 40 కిలోమీటర్లకు మారుస్తూ శాస్త్రీయంగా కొత్త డీపీఆర్‌ను తయారు చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు దూడల భిక్షం గౌడ్, బీజేపీ జిల్లా నాయకులు, భూ నిర్వాసితుడు గుజ్జుల సురేందర్‌రెడ్డి, భూ నిర్వాసిత రైతులు మరుపాక లింగంగౌడ్, జాల వెంకటేష్‌యాదవ్, జంగయ్యయాదవ్,శ్రీశైలంయాదవ్,అంజయ్య యాదవ్, మైసయ్య యాదవ్ గుండెబోయిన గాలయ్య, యాదవ్, పంకర్ల యాదయ్య యాదవ్, గంగనబోయిన వెంకటేష్ యాదవ్,బల్కే మధు, బొమ్మిరెడ్డి ఉపేందర్ రెడ్డి,నాగవెల్లి దశరథగౌడ్, జనార్ధన్‌రెడ్డి,మెట్టు సుధాకర్‌రెడ్డి, కొప్పుల యాదిరెడ్డి, మాడుగుల యాదగిరి,వల్లూరి భోగయ్య, మంద శేఖర్‌రెడ్డి, గంగదేవి నరసింహ, సాధన బోయిన స్వామియాదవ్,గజ్వేల్ రైతులు జోసెఫ్, తొర్రి మల్లేష్, గౌరారంరాజు, ఉప్పు సత్యనారాయణ పాల్గొన్నారు.



దహన సంస్కారాలకు హాజరైన వారికి అన్నదానం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

మండల పరిధిలోని దంజిలాల్ తండా గ్రామంలో మంగళవారం గ్రామానికి చెందిన మూడవత్ జగ్గు నాయక్ గుండె పోటుతో మృతి చెందాడు. దహన సంస్కారాలకు వచ్చినటువంటి బంధుమిత్రులకు, గ్రామస్తులకు గ్రామ మాజీ సర్పంచ్ రమావత్ లలిత బీన్ సింగ్ అన్నదానం నిర్వహించారు. లలిత భీమ్ సింగ్ దంపతులు గ్రామంలో ఎవరైనా పేద ప్రజలు చనిపోతే అలాంటివారికి దహన సంస్కారాల అనంతరం వచ్చిన బంధుమిత్రులకు ప్రజలకు గత 5 సంవత్సరాలుగా అన్నదానం చేస్తున్నారు. వీరు చేపడుతున్న అన్నదాన సేవా దృక్పథానాని చూసిన పలువురు గ్రామస్తులు, బంధుమిత్రులు భీమ్ సింగ్ దంపతులకు అభినందిస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ రిజిస్ట్రేషన్ పై ఆర్డీవో కు ఫిర్యాదు

నవతెలంగాణ-మర్రిగూడ

సరైన ఆధారాలు లేకుండా భూమి అక్రమ రిజిస్ట్రేషన్ చేసిన అధికారులపై బాధితుడు ఫిర్యాదు చేసిన సంఘటన మంగళవారం మండలంలోని వట్టిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది.వట్టిపల్లి గ్రామానికి చెందిన నీల మహేశ్వర్ తండ్రి సత్తయ్య అదే గ్రామానికి చెందిన సిరికొండ మల్లమ్మ భర్త సత్తయ్య వద్ద సర్వేనెంబర్ 160/ఆ1 లో గల 2 ఎకరాల ఒక గుంట భూమిని 94 లక్షల 50 వేల రూపాయలకు 21-02-2025 తేదీ నాడు కొనుగోలు చేశాడు.అడ్వాన్స్ గా ఐదు లక్షల రూపాయలను చెల్లించడం కూడా జరిగింది.మిగతా మొత్తాన్ని 05-03-2025 నాడు చెల్లించే విధంగా ఇరువురు అంగీకరించడం జరిగింది.ఐదు లక్షలు చెల్లించినందుకుగను భూమికి సంబంధించిన ఒరిజినల్ పాస్ పుస్తకం కొనుగోలుదారుడైన నీల మహేశ్వర్ వద్ద అమ్మకం దారుడైన సిరికొండ మల్లమ్మ ఉంచడం జరిగింది.మిగతా మొత్తాన్ని చెల్లించడానికి పెద్ద మనుషులకు సమక్షంలో అమ్మకందారుని పిలువగా నిరాకరించారు.అనుమానం వచ్చిన భూమి కొనుగోలుదారుడైన నీల మహేశ్వర్ తాసిల్దార్ కార్యాలయం కు వెళ్లి భూమి వివరాలను అడగగా అప్పటికే ఆ భూమి వేరే వారి మీద రిజిస్ట్రేషన్ అయినట్టు తెలుసుకున్నాడు.ఈ విషయంపై సోమవారం తాసిల్దార్ బక్క శ్రీనివాస్ కూడా బాధితుడు ఫిర్యాదు చేయడం జరిగింది.అదేవిధంగా బాధితుడు మంగళవారం చండూరు ఆర్డీవోకు అడ్వాన్స్ తీసుకొని మోసం చేసిన సిరికొండ మల్లమ్మ పై అదేవిధంగా ఒరిజినల్ పాస్ పుస్తకం లేకుండా అక్రమ రిజిస్ట్రేషన్కు పాల్పడిన డిప్యూటీ తాసిల్దార్ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడం జరిగింది.

పాఠశాలల అభివృద్ధికి చేయూతనందించాలి

నవ తెలంగాణ -నకిరేకల్

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు చేయూతనందించాలని పాఠశాల సముదాయ నోముల జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు మిర్యాల చల్మరాజు కోరారు.మంగళవారం మండలంలోని చందంపల్లి గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థి ప్రస్తుతం అండమాన్ నికోబార్ దీవుల డైరెక్టరేట్ ఆఫ్ సెన్సెస్ ఆపరేషన్ లో డిప్యూటీ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న వీపురి శ్రీకాంత్ తన తండ్రి వీపూరి బిక్షమయ్య జ్ఞాపకార్థం మైక్ సెట్ బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు తమ చదువుకున్న పాఠశాలలో వసతుల కల్పన కోసం కృషి చేయడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఎంతోమంది ఉన్నత ఉద్యోగులుగా స్థిరపడ్డారని, వారు తమ వంతు సాయంగా పాఠశాలల అభివృద్ధికి చేయూతనందించాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనుకుంట్ల నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఇంద్రకంటి గోవర్ధన్, వేదాంతం ఆదిత్య, భూపతి అనిత తదితరులు పాల్గొన్నారు.

శ్రావణ్ మృతి బాధాకరం

నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్

పట్టణంలోని 11వ వార్డు మాజీ కౌన్సిలర్ శ్రావణ్ కుమార్ మృతి బాధాకర మని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి పల్లె వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానికంగా శ్రావణ్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాను నమ్ముకున్న నాయకుని కోసం,పార్టీ కోసం నిరంతరం పనిచేసిన గొప్ప యువ నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, వట్టేపు సైదులు, మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, ఇందిరాల త్రివేణి, రేపాకుల వీరస్వామి,పాశం వెంకటనారాయణ, నర్సింగ్ లింగమ్మ,మీసాల వీరబాబు, శీలం వెంకన్న, పులిచింతల లక్ష్మమ్మ, రేపాకుల వెంకన్న, ఇందిరాల నరసయ్య తదితరులు ఉన్నారు.

నెల్లికంటి సత్యం ఎమ్మెల్సీ గా ఎన్నిక కావడం హర్షణీయం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

సీపీఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం శాసనమండలి సభ్యునిగా ఎన్నిక కావడం పట్ల ఆ పార్టీ మండల సమితి హర్షం వ్యక్తం చేస్తున్నట్లు మండల కార్యదర్శి పెండ్యాల శంకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి లోడంగి శ్రవణ్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంపటి శ్రీను, పార్టీ సీనియర్ నాయకులు సంగిశెట్టి శ్రీను, పులి సాని అనంతరెడ్డి, ఆలకుంట్ల నరసింహ, తీగల మల్లారెడ్డి, వనం వాసుదేవులు, వంగాల నాగయ్య, తీగల పిచ్చిరెడ్డి మొదలగువారు ఉన్నారు.